


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



పాక్ నిష్క్రమణ- సెమీఫైనల్ వేదికలు ఖరారు..!




సంపుటి : 14 సంచిక : 63 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 03-03-2026 పేజీలు :12 వెల :03/-


## విదేశాల్లో చిక్కుకున్న తెలుగు వారికి సహాయం: సీఎం కీలక ఆదేశాలు

**అమరావతి, మార్చి 03:**



ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య నెలకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో వివిధ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారికి సహాయం చేయాలని ఏపీ ప్రభుత్వ నిర్ణయించింది. అందుకు సంబంధించి ఎన్ఆర్‌టీ, ఆర్టీజీఎస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని.. పౌరులు సురక్షితంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. వేలాది మంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయారు. వారిని సహాయం అందించడంతోపాటు సురక్షితగా వెనక్కి తీసుకు వచ్చేందుకు భారత విదేశాంగ శాఖ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అలాగే తెలుగు వారిని ఆయా రాష్ట్రాలకు తీసుకు వచ్చేందుకు ఇరు ప్రభుత్వాలు ఇప్పటికే చర్యలు చేపట్టాయి. అందుకోసం హెల్ప్ లైన్ నెంబర్లతోపాటు వాట్సప్, ఈ మెయిల్ ద్వారా తమను సంప్రదించాలంటూ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే వాటిని విడుదల చేశాయి.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యం -సీఎం రేవంత్

**వికారాబాద్, మార్చి 03:**



లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది.ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా కీలక నేత మహమ్మద్ రాడ్ మృతి



లెబనాన్ :మధ్యప్రాచ్యంలో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన భీకర వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన అత్యంత కీలక నేత మహమ్మద్ రాడ్ మరణించినట్లు సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ వార్తా సంస్థ 'అల్ అరేబియా' పేర్కొంది. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక విభాగాల్లో కీలక పాత్ర పోషించే రాడ్ మృతి ఆ సంస్థకు కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండే ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడ్డాయి. దక్షిణ, తూర్పు లెబనాన్‌లోని వ్యూహాత్మక ప్రాంతాలపై క్షిపణుల వర్షం కురిపించాయి. హెజ్‌బల్లా ఆయుధ సంపత్తిని, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను వేగవంతం చేసింది.

## వార్ ఎఫెక్ట్ భారీ నష్టాల్లో మార్కెట్స్

ముంబయి : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ι దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, చమురు రేట్ల పెరుగుదలతో సూచీలు దారుణంగా పడిపోయాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 300 పాయింట్ల మేర పడిపోయింది. సోమవారం ఉదయం 9.25 గంటల సమయంలో సెన్సెక్స్ 1,048.48 పాయింట్లు దిగజారింది. దీంతో 80,238.71 వద్ద, నిఫ్టీ 307.35 పాయింట్లు పతనమై 24,871.30 వద్ద కొనసాగుతున్నాయి. రూపాయి విలువ క్షీణించింది. నేటి సెషన్‌లో 24 పైసలు తగ్గింది. దీంతో 91.32గా ట్రేడ్ అవుతోంది. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 2,700 పాయింట్లు, నిఫ్టీ 530 పాయింట్లు కుంగడంతో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళన చెందారు. నష్టాల్లో కొనసాగుతున్నాయి.ఇరాన్-అమెరికా యుద్ధంతో



అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు రేట్లు భగ్గుమన్నాయి. ముడి చమురు ధర 80 డాలర్లపైగా ట్రేడ్ అవుతోంది. దీని ప్రభావంతో దేశీయంగా చమురు రంగ షేర్లు బాగా పడిపోయాయి.

## అమెరికా యుద్ధ విమానాన్ని కూల్చివేసిన ఇరాన్



కువైట్: అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్-15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇరాన్ ఒకేసారి ఇజ్రాయిల్, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులను ప్రయోగించడం ద్వారా తన దాడులను కొనసాగిస్తోంది.

## లెబనాన్ పై ఇజ్రాయిల్ దాడి



బీరూట్/జెరుసలేం : లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి చేసింది. లెబనాన్‌లోని దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఆ తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతీకారం తీర్చుకుంది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్ క్షిపణి మరియు డ్రోన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సరిహద్దు దాటి క్షిపణులు ప్రయోగించింది.

## నెతన్యాహుపై ఇజ్రాయిల్‌లో పెరుగుతున్న ఆగ్రహం




టెల్ అవీవ్: ఇరాన్‌పై ఇజ్రాయిల్ మరియు అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుపై ఇజ్రాయిల్ ప్రజలలో ఆగ్రహం పెరుగుతున్నట్లు సమాచారం. ఇరాన్ ప్రతీకార చర్యలకు భయపడి, ప్రజలు దేశవ్యాప్తంగా ఆశ్రయాలలోతలదాచుకోవాల్సి వస్తుంది. "నిరంతరం ఆశ్రయాలకు పరుగెత్తాల్సి రావడం ఇప్పుడు జీవితంలో ఒక భాగంగా మారింది" అని రాజకీయ పరిశీలకుడు ఒరి గోల్డ్‌బర్గ్ అన్నారు.

## 'గల్ఫ్'లో ప్రజలు సురక్షితంగా ఉండేలా చర్యలు : సిఎం చంద్రబాబు




అమరావతి బ్యూరో : పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దీనిపై ఆర్‌టిజిఎస్ అధికారులు, ఎపిఎన్ఆర్‌టి ప్రతినిధులతో ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. సౌదీ అరేబియా, దుబారు, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలు ఉద్రిక్తతల కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.

## సంయమనం పాటించండి నెతన్యాహూను కోరిన మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పశ్చిమాసియా నేతలతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఆ ప్రాంతంలో నెలకొన్న భద్రతా పరిస్థితిపై వారితో చర్చించారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూకు ఫోన్ చేసిన మోడీ, తాజా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సంయమనం పాటించాలని సూచించారు.శత్రుత్వాన్ని వీడాలని హితవు పలికారు.

## అయతుల్లా అలీ ఖమేనీ ప్రస్థానం



టెహరాన్ : సామ్రాజ్యవాద వ్యతిరేక పోరులో చివరి వరకూ నిలిచిన అయతుల్లా అలీ ఖమేనీ ప్రస్థానాన్ని ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇరాన్‌లోని మషద్ పట్టణంలో 1939 ఏప్రిల్ 19న అయతుల్లా అలీ ఖమేనీ జన్మించారు. ఆయన తండ్రి సయ్యద్ జవాద్ ఖమేనీ (1895-1986) కూడా మత ప్రబోధకుడే. 11 ఏళ్ల వయసులో అలీ ఖమేనీ మదర్సాకు వెళ్లి మత విద్యను అభ్యసించారు. 1950వ దశకం చివరినాళ్లలో మతపరమైన ఉన్నత విద్య కోసం సొంతూరు మషద్ నుంచి ఖోమ్ సిటీకి అలీ ఖమేనీ వెళ్లారు. ఖోమ్ సిటీలో ఖమేనీ కలిసిన విశిష్ట వ్యక్తి పేరు అయతుల్లా రూహుల్లా ఖమేనీ. ఇరాన్ తొలి సుప్రీం లీడర్ అయింది ఆయనే. రూహుల్లా ఖమేనీ దగ్గర మతపరమైన విద్యను అలీ ఖమేనీ అభ్యసించారు.

## సంతజూటూరు లో పాసు పుస్తకాల పంపిణీ



**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 2:**

బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న సంతజూటూరు గ్రామంలో సోమవారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది.గత ప్రభుత్వం లో ఇచ్చిన పాసు పుస్తకాలను ప్రభుత్వం రద్దు చేసింది.ప్రస్తుతం రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మీ భూమి -మీ హక్కు కార్యక్రమంలో భాగంగా సంతజూటూరు గ్రామంలోతహసీల్దారు పద్మావతమ్మ రైతులతో కూడిన ఒక సమావేశన్ని నిర్వహించారు.గ్రామంలో మొత్తం 865 పాసుపుస్తకాలు ఉండగా ఇందుకు అర్హులైన 648 మంది రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎలగాల రామచంద్రుడు,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పలుచాని మహేశ్వరరెడ్డి,గ్రామ రెవిన్యూ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాసు పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఘనత





**నంద్యాల ప్రతినిధి. మార్చి 02 (పల్లె వెలుగు ):** పాణ్యం సమీపంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సి.ఈ డిపార్ట్మెంట్ చదువుతున్న విద్యార్థులు ఎన్. ప్రమోద్మరియు బి. దినేష్ ఫిబ్రవరి 28న ఎమ్మిగనూరు లో నిర్వహించిన టెక్నోబ్రైన్-2 కే26 కార్యక్రమంలో పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో పాల్గొని ద్వితీయ బహుమతిని సాధించారు. వీరు సమర్పించిన డిజైన్ ఆఫ్ గ్నిఫెట్ బేస్డ్ హాఫ్ అడ్డేర్ అండ్ ఫుల్ అడ్డెర్ విత్ మల్టీప్లెక్స్ ఐన్ క్వేటర్ణరీ లాజిక్" అనే పరిశోధనా పత్రం న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. వారి వినూత్న ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానం మరియు సమర్థమైన ప్రదర్శనకు గాను ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా కళాశాల ఎం. డీ శివరామ్ , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం , ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున రావు , ప్రాజెక్ట్ పర్యవేక్షకులు డాక్టర్ జావిద్ భాష మరియు ప్రొఫెసర్ శ్రీనివాస రావు సమన్వయకర్తలు డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు వి. శంకర్‌నాథ్ మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## యువకుడి శవం లభ్యం



**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 2:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామ సమీపంలో కే సి కెనాలు వద్ద గల్లంతు అయిన యువకుడి శవం సోమవారం లభ్యమైనది. ప్రకాశం జిల్లా తాండూరు మండలం శివరామాపురం గ్రామానికి చెందిన నారి పెద్ది హేమంత్ అనే యువకుడు నిన్న కేసీ కాలువలో దూకి గల్లంతు అయ్యాడు. సోమవారం ఉదయం కాలువకు వందమీటర్ల దూరంలోనే యువకుడి శవం లభ్యమైంది.శవాన్ని బయటకు తీసేందుకు సింగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశంనాయకులు నబిరసూల్,మణికంఠనాయుడు,చిన్నమల్లిఖార్జున,కృష్ణమాచారి,రాజు,శ్రమించాలి వచ్చింది.ఈ విషయాన్ని పోలీసులకు వెంటనే సమాచారం అందివ్వటంతో పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొన్నారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తము నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డోన్ చరిత్రలో సరికొత్త మైలురాయి: రూ. 5.11 కోట్ల సి.ఎమ్.ఆర్.ఎఫ్ సాయం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా రూ. 35.97 లక్షల చెక్కుల పంపిణీ**

**పల్లెవెలుగు -ప్యాపిలి**





పేద ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరమని డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సి.ఎమ్.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 35,97,311 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, డోన్ నియోజకవర్గ చరిత్రలో గత 16 నెలల కాలం ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే, అనారోగ్యం మరియు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఉన్న బాధితులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం ముందుందని పేర్కొన్నారు. 543 మంది మంజూరైన మొత్తం: రూ. 5,11,99,337/- (ఐదు కోట్ల పదకొండు లక్షల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయలు) పేదల పెన్నిధి సి.ఎమ్.ఆర్.ఎఫ్ "వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిధి కొండంత అండగా నిలుస్తోంది. ప్రమాదాలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వందలాది కుటుంబాలకు ఊరట కలిగించడం సంతృప్తిని ఇస్తోంది" అని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి,వలసల రామకృష్ణ, లక్ష్మీనారాయణ, ఫణి రాజ్, రాఘవేంద్ర గౌడ్, శేష్పణిగౌడ్,శ్రీనివాసులు,సీమ సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

# నంద్యాల మతసామరస్యానికి ప్రతీక: మంత్రి ఫరూక్









**నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకుని ఇఫ్తార్ విందు సమావేశం.**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఫరూక్.**
**అన్ని మతాల పర్వదినాలు నిర్వహించడం నంద్యాల ఐఎంఏ సాంప్రదాయం: డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ ముస్లిం వైద్యుల నిర్వహణలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఇఫ్తార్ విందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో ఉపవాస దీక్ష విరమణ, తదుపరి మౌలానా అబ్దుల్ హాది ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాసం పాటిస్తున్న వైద్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి ఇందులో పాల్గొన్నారు. తదుపరి ఇఫ్తార్ విందు సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం మతసామరస్యానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ లౌకిక తత్వానికి కట్టుబడి ఉందని అన్నారు.ఐఎంఏ వైద్యులు హిందూ పర్వదినాలు, క్రిస్మస్, రంజాన్ ఇఫ్తార్ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇది ఐక్యతకు, సంఘీభావానికి దోహదం చేస్తుందన్నారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథం కలిగిన వారని అభినందించారు. వారి సమస్యల పరిష్కారానికి సహకారం అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో హిందూ ముస్లిం ఐక్యత కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో నంద్యాల వైద్యులు సంక్రాంతి, ప్రీ క్రిస్మస్, రంజాన్ ఇఫ్తార్ సమావేశాలు ఆనవాయితీగా చేస్తున్నామని, ఇది మతసామరస్యానికి, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగించడానికి దోహదం చేస్తాయని అన్నారు. నంద్యాలలో మతసామరస్యం కొనసాగడానికి మంత్రి ఫరూక్ కృషి మరువలేమన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు ఐకమత్యంతో ఉండి ప్రజలకు మంచి సేవలు అందించడంలో ముందున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్ మనీయార్, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వైద్యుల విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ మధుసూదన రావు,సీనియర్ వైద్యులు డాక్టర్ బాబన్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ మహబూబ్ బాషా, డాక్టర్ జహంగీర్,డాక్టర్ మహమూద్, డాక్టర్ హషమ్, డాక్టర్ మహ్మద్ రఫీ,డాక్టర్ ఆర్షద్, పెద్ద స్వామి, డాక్టర్ షబ్నం,డాక్టర్ అరిఫా భాను, డాక్టర్ జాస్మిన్ సుల్తానా, డాక్టర్ ఫాతిమా బి, డాక్టర్ చరిష్మా, ఫర్వీన్, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, అధిక సంఖ్యలో వైద్యులు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో 02/3/ 2026వ తేదీన అనగా సోమవారం రోజున ఘనంగా హోలీ సంబరాలను జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవవీలత మేడం మాట్లాడుతూ హోలీ వస్తుందంటే చాలు దేశమంతా పండుగ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒకటి అన్నారు . ఈ పండుగను సత్యయుగం నుండి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హోలీని "హోలీకా పూర్ణిమ" గా కూడా వ్యవహరిస్తారు రాక్షస రాజు హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుంటాడు. దీనితో అతని సోదరి హోలీకను పిలుస్తాడు. ఆమె ప్రహ్లాదుడిని మంటల్లోకి పడవేస్తే ఆ మంటల్లో ప్రహ్లాదుడు విష్ణు మాయతో ప్రాణాలతో బయటపడి ,హోలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో పడి చనిపోతుంది. హోలీక దహనమైన రోజుని హోలీగా జరుపుకుంటాము అని పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు పసుపు,కుంకుమ,గంధం లను పూసుకొని రంగు నీరు చల్లుకొని ఆనందోత్సాహంలో తేలియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనను ఖండించిన రజక సంఘం నేతలు



నిరసనలో పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు

రజకులపై దాడి చేసిన వారని కఠిన చర్యలు తీసుకోవాలి.



**హోళగుంద పల్లె వెలుగు మార్చి 02**

నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో అగ్రవర్ణాలు జరిపిన దాడిలో నెలల పసిపాప మరణించడానికి నిరసిస్తూ హోళగుంద మండలలంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీని మండలంలో వివిధ పార్టీ నాయకులు, పెద్దలు కార్యక్రమంలో పాల్గొని, వాల్మీకి సర్కిల్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. పసిపాప మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ నిజాముద్దీన్ కు వినతిపత్రం సమర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన మల్లన్న జాతర సందర్భంగా ఆలయంలోకి రజకులు టికెట్ లేకుండా ప్రవేశించారని నెపంతో అక్కడి అగ్రవర్ణాల వారు దాడి చేయడం సిగ్గు చేయటానికి అన్నారు. ఈ దాడిలో రెండు నెలల పసిపాప మృతి అగ్రవర్ణాల దౌర్జన్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై పోలీసులు కఠిన చర్యలు చర్య తీసుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మద్దతుగా టిడిపి సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహేట శేషగిరి, రజక సంఘం నాయకులు ఉరుకుంద, నాగరాజు టిడిపి కన్వీనర్ తిప్పయ్య, వైఎస్ఆర్సిపి వైసిపి కన్వీనర్ సఫివుల్లా, ఎస్ డి పి నాయకులు హమీద్, బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ టిడిపి నాయకులు దుర్గయ్య, తోక వెంకటేష్ టీడీపీ, వైసీపీ ,ఎస్డిపిఐ, సిపిఐ,యసి ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రవికాంత్, రంగన్న, నాగరాజు, హనుమంతు, రజకులు కరెంటు మల్లికార్జున, క్లబ్ ఈరన్న, ఏరురు రమేష్, పెద్ద ఈరన్న, ఎల్ఐసి లక్ష్మణ, మలికార్జున, హనుమేష్, నాగేంద్ర, శ్రీను , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకల్లు రైతులకు శుభవార్త: నేటి నుంచి కొత్త 'రాజముద్ర' పాసుపుస్తకాల పంపిణీ

-రీ-సర్వే అనంతరం 1,033 ఖాతాలకు పట్టాల పంపిణీకి శ్రీకారం

-ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్న ప్రక్రియ: తహశీల్దార్ ఆంజనేయులు

-సరిహద్దు గ్రామాల్లోని రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కల్లూరు మండలంలోని నాయకల్లు రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. రీ-సర్వే అనంతరం రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను ఈ నెల 02.03.2026 నుండి 09.03.2026 వరకు పంపిణీ చేయనున్నట్లు కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అందిన ఈ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేయుటకు రెవెన్యూ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రీ-సర్వేతో స్పష్టత.. 1033 ఖాతాలకు పట్టాలు: నాయకల్లు గ్రామంలో రీ-సర్వే నిర్వహించిన తర్వాత మొత్తం 3477.794 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి మొత్తం 1188 ఖాతాలను గుర్తించారు. వీటిలో గత సర్వేలో ఫోటోలు, కులం, మొబైల్ నంబరు మరియు ఆధార్ నంబర్లలో తప్పులు ఉన్న సుమారు 104 ఖాతాలను గుర్తించి వాటిని క్షుణ్ణంగా సరిచేశారు. ప్రస్తుతం ఎటువంటి లోపాలు లేని 1033 ఖాతాలకు సంబంధించి రాజముద్ర కలిగిన సరికొత్త పాసుపుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తహశీల్దార్ వివరించారు. సరిహద్దు గ్రామ రైతులు గమనించాలి..నాయకల్లు రెవెన్యూ గ్రామం పరిధిలో వ్యవసాయ భూములు కలిగిన రైతులు కేవలం ఆ గ్రామంలోనే కాకుండా పక్కనే ఉన్న బొల్లవరం, రెమడూరు, పుసులూరు, అనుగొండ, చెట్లమల్లాపురం, కొంగనపాడు, లద్దగిరి మరియు ఉలిందకొండ గ్రామాల్లో కూడా నివసిస్తున్నారు. ఈ గ్రామాల రైతులకు కూడా నాయకల్లులో భూములు ఉన్నందున, వారందరూ ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తమ కొత్త పాసుపుస్తకాలను స్వీకరించాలని అధికారులు కోరారు. హాజరైన అధికారులు: ఈ పంపిణీ కార్యక్రమ ప్రారంభంలో రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్ జయశ్రీ, వీఆర్వోలు విజయమనోహర్, శ్రీనివాసులు, మద్దిలేటి, రాజు, సురేష్, వీఎస్ రాజులు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నిర్ణీత గడువులోగా రైతులు తమ భూ హక్కు పత్రాలను పొంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# పారిశుధ్యం పై అధికారుల చోద్యం





**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 2:**

గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమానికి గ్రహణం పట్టింది. పంచాయతీ కార్యదర్శుల అలసత్వం కారణంగా హరితరాయబారులు ఈ విషయంలో నిర్లక్షముగా వ్యవహారిస్తున్నారు. బండిఆత్మకూరు మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. తడి చెత్త,పొడిచెత్త వేరు వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలన్న విషయాన్ని హరిత రాయబారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. ఈ విషయాన్ని పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారు. బండిఆత్మకూరు మండలంలో,బి కోడూరు,పరమటూరు,సోమయాజులపల్లె, నారాయణాపురంగ్రామాలు మినహాయించి,బండిఆత్మకూరు పార్నపల్లె,ఈర్నపాడు,కడమలకాలువ,సింగవరం,సంత జూటూరు,పెద్దదేవలాపురం,భోజనము,కాకనూరు,ఎర్రగుంట్ల,లింగాపురం.,గాలిచేన్నయ్య పాలెం గ్రామాలలో లక్షలు ఖర్చు చేసి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద డంపింగ్ యార్డ్ షెడ్లను నిర్మించారు. ఈర్నపాడులో డంపింగ్ షెడ్డు గ్రామంలో దిష్టి బొమ్మలా దర్శనమిస్తూ ఉంది. మరి కొన్ని గ్రామాలలో షెడ్లు నిరూపయోగంగా ఉన్నాయి. పొడిచెత్తను,తడి చెత్త ను వేరుచేసి డంపింగ్ యార్థులకు తరలించాల్సిన హరిత రాయబారులు ఎక్కడంటే అక్కడా ఉరిబయట పడవేస్తున్నారు. గ్రామాలలో చెత్త ను సేకరించిన పిదప సైకిళ్లను ఊరి బయట పడవేసి పోతున్నారు. లక్షలు ఖర్చు చేసి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం సైకిళ్లను మంజూరు చేస్తే,అవి ఎక్కడంటే అక్కడ పడేస్తున్న కారణంగా సైకిళ్ళు ఎండకు ఎండిపోయి మూలన పడే అవకాశం ఉంది. ఎలాంటి భద్రత లేని కారణంగా సైకిళ్ళు చోరికి కూడా గురయ్యే అవకాశం కూడా ఉంది. ఇక డ్రైనేజి కాలువలలో పేరుకొని పోయిన పూడికను ఎత్తి వేసే విషయంలో నిర్లక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నారు. పండుగలకు,పబ్బాలకు సైతం పూడికను తొలగించడంలేదు. పుష్కరానికోసారి అన్నట్లు గా కోళ్లు గెలికినట్లు కాలువలలో పూడికలెత్తుతూ ఉన్నారని మండల ప్రజలు ఘాటుగా నే విమర్శలు గుప్పిస్తున్నారు. స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి మూడు రోజుల క్రితం మండలంలో అధికారులు పారిశుధ్యం పై చేపట్టిన పనులు ఆరంభంలో శూరత్వం అనే విధానాన్ని తలపించాయి. ఖర్మ కాలి ఎవరైనా పారిశుధ్యం పనులపై ఫిర్యాదు చేస్తే చర్యలు మాత్రం శూన్యం. బండిఆత్మకూరులో పుల్లమ్మ అనే మహిళ డ్రైనేజి పనుల విషయంలో ఒకటికి రెండు సార్లు



ఫిర్యాదు చేసింది. కొందరు నాయకులు డ్రైనేజిని పూడ్చి వేయడం వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ అధికారులకు చెప్పినప్పటికి ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాల్సిన కొందరు పంచాయతీ కారుదర్శులు నాయకుల పంచన చేరి వారి భజన చేస్తూ,ప్రజల సమస్యలను గాలికొదిలేస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ

పేద విద్యార్థులకు ఫీజు రాయితీ తో శిక్షణ: నిర్వాహకుడు మజీద్.

ఏ రంగాన్ని ఎంచుకున్నా, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి: డాక్టర్ రవికృష్ణ.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణమండపం రోడ్డులో కళారాధన సాంస్కృతిక సంస్థ సమాచార సాంకేతిక విభాగ కార్యదర్శి మజీద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగం ఎంచుకున్నప్పటికీ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని అన్నారు. అనేక సంవత్సరాలుగా కంప్యూటర్ శిక్షకుడిగా పనిచేసిన అనుభవం కలిగి,కళారాధన సమాచార సాంకేతిక విభాగం కార్యదర్శిగా ఉన్న మజీద్ నూతన కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం మజీద్ మాట్లాడుతూ తనతోపాటు సమద్ విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, జావా, ఎం.ఎస్. ఆఫీస్, ఇంటర్నెట్ తదితర అంశాలలో కంప్యూటర్ శిక్షణ కోర్సులు నిర్వహిస్తామని తెలిపారు. 16 కంప్యూటర్ సిస్టమ్స్ తో యువతీ యువకులకు వేరువేరుగా ఏర్పాటు చేశామని అన్నారు. కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రంగనాథ్ సెంటర్ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తారని తెలిపారు. కళారాధన, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున నేర్చుకోవడానికి వచ్చే విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఆర్.ఎస్ ప్రసాద్, మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ పిజి కాలేజీ ప్రొఫెసర్ ఇంతియాజ్ అహ్మద్,లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, రామయ్య,కళారాధన సభ్యులు శివరామిరెడ్డి,వలి, మహబూబ్ బాషా,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు విక్రయించండి, వంట సరుకులు,పొందండి -ఎంపీడీవో సావిత్రి



**దొర్నిపాడు మార్చి 2 పల్లె వెలుగు న్యూస్**

స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర లోభాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛరథంద్వారా ప్రజల ఇండ్లలోని పాత ప్లాస్టిక్ ఇతర వస్తువులను కొనుగోలు చేస్తారన్నారు, వాటినివిక్రయించి ఇంటికి అవసరమైన నిత్యవసరవంట సరుకులను కొనుగోలు చేయాలని ఎంపీడీవో సావిత్రి అన్నారు, ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ఇంటింటికి స్వచ్ఛరథం వస్తుందని ఆమె అన్నారు,ఇంటిలోని పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు, పుస్తకాలు, పేపర్లు, గాజు సీసాలు, అట్టపెట్టెలు చెడిపోయిన స్టీల్ సామాన్లు అల్యూమినియం సామాన్లు విక్రయిస్తే ఇంటికి అవసరమైన కందిబేడలు ,చక్కెర వంటి నిత్యావసర సరుకులను అందజేస్తారన్నారు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తారన్నారు, పాత వస్తువులను విక్రయించకుండా ఎక్కడ పడితే అక్కడ వేస్తే అపరిశుభ్రంగా ఉంటుందని వాటి ద్వారా ప్రజలు రోగాల బారిన పడతారని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఈవోపీఆర్డి శివప్రసాద్ ఎంఈఓ ,రామచంద్రయ్య ప్రజలు పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేర్చకుండా హైడ్రో ప్రాజెక్టు పనులా

పలు గ్రామాల్లో అధికారులను నిలదీసిన నిర్వాసితులు.. గ్రామ సభల బహిష్కరణ. తమ డిమాండ్లను నెరవేర్చకుండా, సమస్యలను పరిష్కరించకుండా హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులు చేపడితే ఊరుకునేది లేదని అల్లూరి జిల్లా జికె.వీధి మండలంలోని పార్వతీనగర్, బూసికొండ, శాండికోరి గ్రామస్తులు తేల్చిచెప్పారు. సోమవారం ఆయా చోట్ల అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎక్కడికక్కడ వారిని నిలదీశారు. సీలేరు పరిసర ప్రాంతంలోని నిర్వాసిత గ్రామలన్నింటా నిరసన సెగ తగిలింది. మొదట అధికారులు సీలేరు జల విద్యుత్ కేంద్రం సమీపంలో ఉన్న పార్వతీ నగర్‌లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

మార్చి 2వ నుంచి 20వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మార్చి 2వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలలో మహిళలు పాలుపంచుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. మార్చి 2వ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు, ప్రణాళిక సమావేశం, మిషన్ శక్తి ఓరియంటేషన్, హబ్ ప్లాన్ ఫైనలైజేషన్, 3వ తేదిన సైబర్ భద్రత, డిజిటల్ భద్రత అవగాహన (మహిళలు/బాలికలు), 4వ తేదీన రుణా మేళా, బ్యాంకర్స్ ఔట్రీచ్, ఆర్థిక అక్షరాస్యత, 5వ (గర్భధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు రోగ నిర్ధారణ పద్ధతులు) కౌమార లైంగిక & పునరుత్పత్తి ఆరోగ్య అవగాహన, 6వ తేదిన సురక్షిత మాతృత్వం (ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన) అవగాహన, 7వ తేదీన (బచావోబేటీ పఢావో) (గర్భధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు రోగ నిర్ధారణ పద్ధతులు) + మహిళా భద్రతపై సైకిల్ ర్యాలీ, 8వ తేదీన మహిళా దినోత్సవ ప్రత్యేకం : సత్కారం, మహిళా నాయకుల సమావేశం, కమ్యూనిటీ భాగస్వామ్యం,9తేదీన మానవహారం, జనూ (చైల్డ్ హెల్ప్లైన్)/కమ్యూనిటీ నాయకుల భాగస్వామ్యం 10వ తేదిన తేదీ పురుషుల కోసం వంట పోటీ, లింగ సున్నితత్వంపై అవగాహన కార్యక్రమాలు,11వ తేది కొత్త తల్లిదండ్రుల కోసం క్విజ్, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు,12వ తేదీన డిగ్రీ పురుష విద్యార్థులకు సానుకూల పురుషత్వ అవగాహన కార్యక్రమాలు,13వ తేదీన మానసిక ఆరోగ్య అవగాహన, గృహ హింస మద్దతు సేవలు (181/లీగల్ సహాయం) కార్యక్రమాలు, 16వ తేదీన మహిళా వ్యవస్థాపకత శిబిరం, నైపుణ్యాభివృద్ధి దిశానిర్దేశ కార్యక్రమాలు,17వ తేదీన కెరీర్ సంప్రదింపులు, నైపుణ్యాభివృద్ధి డ్రైవ్ (యూత్ 18+), రునామేళా నిర్వహించడం,18వ తేదీన ప్రయోజనాల కోసం యాసిడ్ దాడి నుండి బయటపడిన వారి మ్యాపింగ్, పోష్ యాక్ట్ పై అవగాహన, 20వ తేదీన విమోచన, ఏకీకృత నివేదిక (అన్ని థీమ్లు) ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల్లో ప్రజల సానుకూలత పెంపొందించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రభుత్వం చేపట్టిన ప్రాధాన్యత పథకాల అమలులో జిల్లాలో సానుకూలత శాతాన్ని పెంపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఫిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో జిల్లాలో ప్రజల సానుకూలత శాతాన్ని పెంచే దిశలో చురుకుగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, మౌలిక వసతుల విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన తప్పులకు జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. "కింది స్థాయి సిబ్బంది చూసుకోలేదు" అని చెప్పి బాధ్యత నుంచి తప్పించుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు. ప్రతి జిల్లా అధికారి తన శాఖ పనితీరును సమగ్రంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత కలిగి వుండాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, కాలుష్య నియంత్రణ తదితర శాఖలకు కలిగిన రెగ్యులేటరీ అధికారాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే సంస్థలకు కేవలం నోటీసులు ఇవ్వడం సరిపోదని, అవసరమైతే సీజ్ వంటి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డలో నిబంధనలు పాటించని ఒక ఆర్ఓ ప్లాంట్ను సీజ్ చేయడంతో పరిస్థితుల్లో మార్పు వచ్చినట్లు ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రజారోగ్య సమస్యలు ఉద్భవించే పరిస్థితుల్లో అధికారుల చర్యలు మరింత దృఢంగా ఉండాలని స్పష్టం చేశారు. ఫైర్ ఎన్ఓసీ జారీ విషయంలో 100 శాతం పనితీరు ఉండాలని, ఎక్కడ పరిపాలనా లోపం ఉందో గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు. జిల్లాలోని శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, 20 శాతానికి పైగా నెగిటివిటీ ఉన్న శాఖల అధికారులు తక్షణమే కారణాలు వివరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్రాన్స్పోర్ట్ శాఖలో 41.7% నెగిటివిటీ నమోదైందని, వాహన్ సేవలపై సుమారు 40% ప్రతికూల అభిప్రాయం ఉందని తెలిపారు. యూరియా లభ్యతలో 38.4%, హౌసింగ్ విభాగంలో 33% నెగిటివిటీ ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మైనారిటీ వెల్ఫేర్ శాఖలో 33.2% నెగిటివిటీ ఉండగా, త్రాగునీరు, వీధి దీపాల వంటి మున్సిపల్ సేవల్లో 22% నెగిటివిటీ నమోదవడం గమనార్హమని, వేసవి కాలం దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో (జీజీహెచ్) 24 శాతం నెగిటివిటీ ఉండడంపై కూడా సమీక్షించాలని పేర్కొన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లలో డేటాబేస్ ప్యూరిఫికేషన్ అత్యవసరమని, పాత డేటాను తొలగించి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల వివరాలు, తల్లిదండ్రుల మొబైల్ నంబర్లను అప్డేట్ చేయాలని సూచించారు. డేటా సరిచేసిన తర్వాతే పనితీరు మెరుగుపడుతుందని తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు దిగువ స్థాయి నుంచి రెండో స్థానానికి రావడం ప్రశంసనీయం అని అభినందించారు. మైనారిటీ వెల్ఫేర్ శాఖ డేటా ప్యూరిఫికేషన్ తర్వాత మెరుగైన స్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. సెర్ప్ (ఎస్ ఈ ఆర్ పి) జిల్లా స్థాయిలో టాప్ పర్ఫార్మింగ్ శాఖగా నిలవడం సంతోషకరమని తెలిపారు. 70 శాతం పైగా సానుకూలత సాధించిన శాఖలను ఆదర్శంగా తీసుకొని, 30% లోపు పనితీరు ఉన్న శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మొహమాటం వల్ల విధుల్లో వెనుకడుగు వేయరాదని, ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ ఉండకూడదని అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దు" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 72 ఫిర్యాదులు

విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం..

జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 02-03-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).3.52 సెంట్ల వ్యవసాయ



భూమిని నాకు అమ్ముతానని ఆవుల రమేష్ నాయుడు 15 లక్షలు మరియు హనుమంతు 26 లక్షలు అను వ్యక్తులు డబ్బులు తీసుకుని సదరు పొలాన్ని నాకు రిజిస్ట్రేషన్ చేయకుండా మరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి నాకు అన్యాయం చేశారు. కావున వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని పాణ్యం మండలానికి చెందిన వెంకటసుబ్బయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నా పిల్లలకు స్కూల్ లో యోగా టీచర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని శివ శేఖర్ అనే వ్యక్తి నన్ను నమ్మించి నా వద్ద నుండి5,30,000/-రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా




డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే నా పైనే దౌర్జన్యం చేసి బెదిరిస్తున్నాడు నాకు న్యాయం చేయండని ముష్టపల్లె గ్రామానికి చెందిన ఆదినారాయణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3)నేను వెల్డింగ్ షాపు నడుపుకుంటూ జీవనం చేయుచున్నాము. నా షాపు ముందర షేక్ మొహమ్మద్ రఫీ మట్టి తోలి రాస్తా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. కావున నాయందు దయవుంచి అతనిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని సలీంనగర్ కు చెందిన షేక్ . షేర్ అలీ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ పరిశీలించి త్వరగా బాధితులకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కొత్త చట్టాలపై పాత్రికేయులకు అవగాహన

పాత్రికేయులకుఅవగాహన పత్రాన్ని అందిస్తున్న అధికారులు



దొర్నిపాడు మార్చి 2 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారంవికసిత్ భారత్ రోజ్ గార్ అజివికా మిషన్ గ్రామీణ చట్టం 2025 వి, బి, జి ,రాంజీ పై పాత్రికేయులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త చట్టాలపై మండల గ్రామీణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు, పాత చట్టాలు కొత్త చట్టాలు కు ఉన్న తేడాల గురించి వచ్చిన మార్పులను గురించి ప్రజలకు తెలియజేసేందుకు పాత్రికేయులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు వచ్చిన కొత్త చట్టాల వల్ల ప్రజలు నష్టపోతామని అపోహలు ఉన్నాయన్నారు, దీనివల్ల ప్రజలు నష్టపోరని ఆమె అన్నారు నిరుద్యోగులగుర్తింపు 125 రోజులు పని దినాలు, రైతులకు పంట కాలంలో ఉపాధి పనులు నిలిపివేత ఉంటుందన్నారు,గతంలో వంద రోజులు పని దినాలుచట్టంలో ఉంటే కొత్త చట్టాల ప్రకారము ఉపాధి కూలీలకు 125 రోజులు పని దినాలను కల్పిస్తుందన్నారు గతంలో కేంద్ర ప్రభుత్వము 90 శాతం ,రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులను మంజూరు చేసేదన్నారు ప్రస్తుత చట్టం ప్రకారము కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% పనుల బిల్లుల కొరకుమంజూరు చేస్తున్నారు, గతంలో జీతభత్యాల కొరకు ఆరు శాతం ఉంటే ప్రస్తుతం 9 శాతం పెంచిందన్నారు కొత్త తిట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి,ఎంఈఓ రామచంద్రయ్య ,ఏపీఓ, అనీఫా ఈవోపీఆర్డి ,శివప్రసాద్ ఉపాధి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నియమాలను పాటించండి - సంపూర్ణ ఆరోగ్యవంతులు కండి





బద్వేల్, మార్చి 2 ( పల్లె వెలుగు)

ఆహార నియమాలను పాటించి, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని, సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. బద్వేల్ పట్టణంలో ఎస్జీవో హోం లో ఫిజియోథెరపీ ఏఎన్ఎం, ఆశాలకు సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దేవుడు ఇచ్చిన ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. వీలైనంతవరకు బయట ఆహార పదార్థాలను మాని, ఇంట్లో తినాలన్నారు. ఆకుకూరలు, కాయగూరలను సమృద్ధిగా తినాలన్నారు. నొప్పులకు తరచూ మందులను వాడకూడదన్నారు. ఫిజియోథెరపీ ద్వారా నడుము, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చుని, ఫిజియోథెరపిస్టులు సంతోష్ కుమార్ ,రమేష్ లు అన్నారు. ఏ నొప్పులు ఎలా ఉపశమనం పొందాలో, వారు చేసి చూపించారు. నీరు కాచి, చల్లార్చి త్రాగడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సౌమ్య, శరత్ చంద్ర ,మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య, యూ పి హెచ్ సి ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# పందిపాడు 'ఇందిరమ్మ కాలనీ' నివాసుల కన్నీటి గాథ: ప్రజా వేదికపై గళమెత్తిన నాగేంద్రుడు

-సునయన ఆడిటోరియంలో అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం

-రోడ్డు లేక అంబులెన్స్ రాదు.. నీటి కోసం కిలోమీటర్ల నడక.. ఇదేనా పాలన?

-యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగర శివార్లలోని కల్లూరు గ్రామ పరిధిలో గల పందిపాడు 'ఇందిరమ్మ కాలనీ' నివాసుల దశాబ్దాల కష్టాలు సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రతిధ్వనించాయి. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' సందర్భంగా సామాజిక కార్యకర్త నాగేంద్రుడు, మరియు రాము,కాలనీ నివాసులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు పడుతున్న నరకయాతనను నాగేంద్రుడు కలెక్టర్ కు కళ్ళకు కట్టినట్లు వివరించారు. రోడ్డు లేని కాలనీ.. అంబులెన్స్ రాని పరిస్థితి! కాలనీకి కనీసం నడవడానికి కూడా సరైన దారి లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాగేంద్రుడు ప్రస్తావించారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి ఉందని, దీనివల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆసుపత్రికి తరలించేలోపే పరిస్థితి విషమిస్తోందని కలెక్టర్ మేడం దృష్టికి తీసుకెళ్లారు. మూడు నెలల క్రితమే రోడ్లకు నిధులు మంజూరైనప్పటికీ, అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన గట్టిగా ప్రశ్నించారు. చుక్క నీటి కోసం మూడు కిలోమీటర్ల పోరాటం..తాగునీటి సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కాలనీలో ఉందని వాపోయారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వీధి దీపాలు లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు పెచ్చరిల్లుతున్నాయని, పొదల నుంచి పాములు, తేళ్లు ఇళ్లలోకి వస్తుండటంతో పిల్లలు భయం గుప్పిట్లో బతుకుతున్నారని వివరించారు. అధికారులపై కలెక్టర్ సీరియస్..నాగేంద్రుడు వివరించిన కాలనీ పరిస్థితులపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూనే, అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైన పనులు ఎందుకు ఆగిపోయాయని అధికారులను అక్కడికక్కడే నిలదీశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, తక్షణమే కాలనీ పరిస్థితులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ హామీ:"పందిపాడు ఇందిరమ్మ కాలనీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం. మంజూరైన రోడ్డు పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చూస్తాం. త్వరలోనే ట్యాంకర్ల ద్వారా తాగునీరు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతులు కల్పించి కాలనీ వాసుల ఇబ్బందులు తొలగిస్తాం."అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాము, పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతినిధులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను మెరుగైన రీతిలో పరిష్కరించండి







పిజిఆర్ఎస్ ద్వారా 262 దరఖాస్తుల స్వీకరణ.

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 130 దరఖాస్తుల స్వీకరణ.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం 71 అర్జీలు ఇంకా ఓపెన్ చేయలేదని తెలిపారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వాటిని ప్రాధాన్యంతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 130 అర్జీల స్వీకరణ భూసంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 130 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 22, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 19, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి 18, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 26, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 33, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 8 గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు 1)పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి చెందిన ఎన్. లక్ష్మిరెడ్డి సర్వే నెం. 462/2లో తనకు కొంత భూమి ఉందని, అయితే ఆ భూమి ఆన్‌లైన్‌లో వక్ఫ్ బోర్డు భూమిగా నమోదైందని తెలిపారు. దానిని సవరించి తన భూమిని ఆన్‌లైన్ రికార్డుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. 2)బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికి చెందిన టి. లక్ష్మీదేవి తన భర్త మృతి చెందినందున, తనకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మండలం చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన ఎస్. మహబూబ్ బాషా సర్వే నెం. 473-బి1ఎ2, 473-సి3ఎ2లో 1 ఎకరా 57 సెంట్ల భూమి కలిగి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు రైతు భరోసా మరియు పంట నష్టపరిహారం అందలేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం



ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 02:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్చి 26న అంకురార్పణ, మార్చి 27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం, కళ్యాణ వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జేఈవో అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. కల్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్‌టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండి కడప జిల్లాలోని ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇ శ్రీ మనోహర్, డెప్యూటీ ఈవో శ్రీ శివ ప్రసాద్, విజిఓ శ్రీ గిరిధర్, డిఈ (ఎలక్ట్రికల్) శ్రీ రవి శంకర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు అబ్దుల్ ఖాదర్ మృతి పట్ల పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి సంతాపం



పోరుమామిళ్ల మార్చి 2 ( పల్లె వెలుగు)

భారత్ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ ఖాదర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ పంచాయతీ రాజ్ అండ్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అబ్దుల్ ఖాదర్ మొదటి నుంచీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని గుర్తుచేశారు. నిస్వార్థ ప్రజాసేవకుడిగా బద్వేల్ నియోజకవర్గంలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తి అబ్దుల్ ఖాదర్ అని తెలిపారు. ఆయన మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, అబ్దుల్ ఖాదర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంగా ఉండాలని కోరారు.

## ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఎ వెంటనే చేయాలని ఎమ్మార్పీఎస్ వినతి



మండలం పరిధిలోని అన్ని గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు వినియోగదారులు సోమవారం ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రద్దు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు అనంతపురం ఉమ్మడి జిల్లా పుట్టపర్తి మరియు కర్నూలు జిల్లా లేకుండా తెలంగాణలో కూడా ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన కులాలనే కాకుండా బలహీన వర్గాలను ఆదుకుంటూ నీరు ఆరోగ్యం విద్య వంటి వాటిలో బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఆర్ డి టి దశాబ్దాలుగా నిరుపేదలను ఆదుకోవడం జరిగింది కాకపోతే కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్మెంట్ టెస్ట్ కు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది ఎఫ్ సి ఆర్ ఏను అవునా రెన్యువల్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు వినియోగదారులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి







రుద్రవరం. పల్లె వెలుగు :

నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దోర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి తెలిపారు. సోమవారం అయన రుద్రవరం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి లక్ష్మీనరసింహస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మీదుగా గండ్లేరు వాగు వరకు రోడ్డు నిర్మాణము చేపట్టడం జరిగిందన్నారు. దీంతో రవాణా సౌకర్యం మెరుగుపడి భక్తులు దేవస్థానాలను దర్శించుకోవడానికి వీలు ఏర్పడిందన్నారు. రోడ్డును మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. బీటీ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే ఈ ప్రాంతము పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు గంధం రాఘవరెడ్డి, గంగుల భరత్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించడం పై హర్షం



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దివ్యాంగులకు ఉచిత ప్రయాణం హామీని నెరవేర్చినందుకు స్థానిక నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ హర్షం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ... గత డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ఏడువరాలు ఇవ్వడం జరిగినది అందులో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఆ హామీని 28వ తేదీన జీవో విడుదల చేసి దివ్యాంగులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసేలా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి,దివ్యాంగుల శాఖ మంత్రి బాల వీరాంజనేయు స్వామివారికి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని దివ్యాంగులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంద్రధనస్సులోనే మరో హామీ వచ్చే స్థానిక సంస్థలలో వార్డు మెంబర్లు సర్పంచు, కౌన్సిలర్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కార్పొరేటర్ గా ఎన్నికలలో దివ్యాంగులకు పోటీ చేసే విధంగా అవకాశం కల్పించే, ఒకవేళ ఓడిపోయిన కూడా కో ఆప్షన్ నెంబర్లుగా అవకాశం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, పాణ్యం మండల కార్యదర్శి రవీంద్ర నాయక్, సభ్యులు బాలుడు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష విరాళం

ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



పల్లె వెలుగు పాణ్యం.

ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష నూటా పదహారు రూపాయలు సోమవారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. శిరివెళ్ళ మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన కీ"శే" పెడకంటి బాల సుబ్బయ్య జ్ఞాపకార్థం సతీమణి లక్ష్మీదేవి కుమారుడు సురేంద్ర, సందీప్ కుమార్ వీరి కుటుంబ సభ్యులకు స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 లక్ష 116/- లు విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన బాంబ్ దాడులలో ఇరాన్ సుప్రీమ్ ఖమేనీ మృతికి నివాళులర్పిస్తూ ముస్లింలు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలో స్థానిక గొల్లగూడెం వద్ద గల 'మస్జిద్ -ఏ జెహర' వద్ద సోమవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖమేనీ ఆత్మకు శాంతి చేకూరాలని మౌలానా మహమ్మద్ ముజస్సమ్ హైదర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అమెరికా, ఇజ్రాయిల్ దేశ అధ్యక్షులు ఇరాన్‌పై దాడి చేయడం దుర్మార్గమన్నారు.

# సారా విక్రయదార కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపండి

నాటు సారా వల్ల కలిగే అనర్థాలను తెలియజేయండి.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.







నాటు సార విక్రయదార కుటుంబాల జీవనోపాధికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా నాటుసార కుటుంబాల పునరావాస వ్యూహం మరియు కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నంద్యాల డిఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, మెప్మా పిడి వెంకట దాసు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా విక్రయదార కుటుంబాలను పునరావాసం కల్పనలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమం వారి జీవనోపాధి కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏ కేటగిరీలో 19 గ్రామాలు, బి కేటగిరీలో 19 గ్రామాలు, సి కేటగిరిలో 91 గ్రామాలను జిల్లాలో నాటు సారాను పూర్తి స్థాయిలో నివారించడానికి 19 ఫిబ్రవరి 2025 నుండి సెప్టెంబరు 12వ తేది వరకు పకడ్బందీ ప్రణాళిక వారీగా నాటు సారా తయారీని పూర్తి స్థాయిలో తొలగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నాటు సార, కల్తీ నెయ్యి లాంటి ప్రాణాంతకమైన వాటిని చేయడం ద్వారా ప్రజా ఆరోగ్యం పట్ల చెలగాటం ఆడడం వల్లనే మీ మీద కేసులు నమోదవ్వడం జరుగుతోందన్నారు. అలాకాకుండా మీ అంతటా మీరు నాటు సార వదిలేసి ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మారడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 222 కుటుంబాలు జీవనోపాధి కల్పించమని కోరడం జరిగిందని, అందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి కల్పిస్తామని, మహిళలకు చేతివృత్తులు, కుట్టు అల్లికలు, పేపర్ కప్స్, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, మహిళలకు పొదుపు గ్రూపులుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ, మెప్మా పిడిలను కలెక్టర్ ఆదేశించారు. పురుషులకు పశుపెంపకం, తేనటీగ పెంపకం లాంటి జీవనోపాధి మార్గాల దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా సదురు కుటుంబాలకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను అందజేయాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు నాటు సార విక్రయదార కుటుంబాల జీవనోపాధికి కల్పించాల్సిన సదుపాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే ప్రతి గ్రామం అభివృద్ధి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

రుద్రవరం. పల్లె వెలుగు :

కూటమి ప్రభుత్వంతోనే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.(సోమవారం మండల కేంద్రం రుద్రవరంలో పర్యటించి నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం, ఎస్సీ కాలనీ, మరియు బెస్త కాలనీలలో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని ఆమె పేర్కొన్నారు. మొదటి విడతలో 49 లక్షల రూపాయలు, రెండో విడతలో 89 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్చి చివరి నాటికి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు. కుందూ నది నుంచి కేసీ కెనాల్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రతిపాదనలను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు, మార్చి 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగే సమావేశంలో వీటిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునీకరణకు 42 లక్షల రూపాయలు కేటాయించి పనులు పూర్తి చేసినట్లు వివరించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్వి రంగనాయకులు శెట్టి,



పోలా గురుమూర్తి, కొమ్మలపాటి రాజారావు, అల్లడి శేఖర్, ఎర్రం ప్రతాపరెడ్డి, బివి కృష్ణారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, బాచిపల్లి వెంకటనారాయణ,బండారు బాలరాజు, మజ్జిగ చంద్ర, ముల్లా రజాక్, నాగేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి నుండి 10 కుటుంబాలు టిడిపి లోకి చేరిక





డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో

అభివృద్ధి చూసే టిడిపి పార్టీలోకి

నందవరం పల్లె వెలుగు మార్చి 2

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామానికి చెందిన వైసిపి పార్టీ కి చెందిన పది కుటుంబాలు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి సమక్షంలో తెలుగుదేశం లోకి చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రైతులు,యువత,మహిళలు,పేద వర్గాల అభివృద్ధి కోసం టిడిపి నిరంతరం పాటుపడుతుందని అందుకే పార్టీ లో చేరుతునట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.వెంకటేష్,పెద్దయ్య కింద గేరి వీరస్వామి,యల్లమ్మ కూరగాయలు రంగముని,జనార్దన్, గిద్దయ్య,వెంట్రాముడు, ఈరన్న,రామప్ప,లోకేష్,వెంకట్ నాయుడు,గోకారి చంద్ర,విజయ్,చాకలి దుబ్బన్న లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు



ఆమోసు,డీలర్లు దుబ్బన్న,కే.మునిస్వామి,నరసింహులు, దేవదాసు,జీవన్,ఈరన్న స్వామి, హనుమంతు ఉదయ్ గౌడు, సామెల్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీదారుల సంతృప్తియే పరమావధిగా పనిచేయాలి





-'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

-పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని ఆదేశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు కీలక సూచనలు చేశారు: నాణ్యమైన పరిష్కారం: పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా మరియు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలి. నిర్లక్ష్యం వద్దు: అర్జీల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదు. అధికారుల లాగిన్‌లకు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ఎస్.ఎల్.ఏ లోపు పరిష్కారం: ఏ ఒక్క అర్జీ కూడా గడువు దాటి (బియాండ్ ఎస్ఎల్ఏ) పెండింగ్‌లో ఉండకూడదు. అలాగే 'ఎట్ టు వ్యూ' జాబితాలో అర్జీలు ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలి. రీ-ఓపెన్ కాకూడదు: ఒకసారి పరిష్కరించిన అర్జీలు బాధితుల అసంతృప్తి వల్ల మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకూడదని, క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం చేపట్టాలని మేలిగనూరు వరద కాలువ నిర్మించాలి







వేదవతి ప్రాజెక్టు పూర్తి చేయాలి.

కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని పశ్చిమ ప్రాంతం కరువులు మరియు వలసలకు నిలయమైన ప్రాంతమని, ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే తక్షణమే వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి మరియు ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి దగ్గర వరద కాలువ నిర్మాణానికి 5000 వేల కోట్ల రూపాయల కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి 18 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో కర్నూలు ఉమ్మడి జిల్లాకు మొత్తం కలిపి 476 కోట్లు మాత్రమే కేటాయించడం చాలా అన్యాయమన్నారు. ఈ ప్రాంతంలో సరైన వర్షాలు లేక పంటలు సరిగా రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉంటే ఈ ప్రాంతం సాగునీటి ప్రాజెక్టుల కోసం కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. ఉట్టికెక్క లేనమ్మా స్వర్గానికి ఎక్కునా అన్న సామెత గుర్తుకొస్తుందని 5 వేల కోట్ల రూపాయల కేటాయిస్తే సుమారు ఐదు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనీ ఈ నిధులు ముందు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాబోవు కాలంలో పెద్ద ఎత్తున రైతులందరిని సమీకరించు పాదయాత్రలు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ఆయన హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి కౌసర్ భాను వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, పరమేష్, అయ్యప్ప, వీరేష్, ఈరన్న, సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి, స్థానిక రైతు సంఘం నాయకులు దస్తగిరి బాషా, హనుమంత రెడ్డి, హనుమంతు మరియు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కక్షతో కత్తి పట్టాడు -కోర్టు బోనులో ఖైదీ అయ్యాడు





షరీఫ్ నగర్ హత్య కేసులో సంచలన తీర్పు: నిందితుడికి 'జీవితకాలం' జైలు

హత్యకు తోడు హత్యాయత్నం.. వెరసి రెట్టింపు శిక్ష!

పక్కాగా సాక్ష్యాధారాలు.. నిందితుడి ఆట కట్టించిన పోలీసులు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రశంసల జల్లు.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అనుమానం పెనుభూతమైతే ఎంతటి ఘోరానికైనా వెనుకాడరని నిరూపించిన షరీఫ్ నగర్ హత్య కేసులో న్యాయదేవత కళ్లు తెరిచింది. కక్షతో కత్తి పట్టి నిండు ప్రాణాన్ని బలిగొన్న కిరాతకుడికి కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కబర్థి చారిత్రాత్మక తీర్పునిచ్చారు. నిందితుడు దగ్గుపాటి రాజును దోషిగా తేలుస్తూ, జీవితకాలం జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు. ప్రతీకార జ్వాల.. నిండు ప్రాణం బలి! కేసు వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల జిల్లా ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన దగ్గుపాటి రాజుకు,

కర్నూలు షరీఫ్ నగర్ వాసి వడ్డిపాటి వెంకటేశ్వర్లుకు మధ్య పాత గొడవలు ఉన్నాయి. తన భార్య వివాహేతర సంబంధంతో వెళ్లిపోవడానికి వెంకటేశ్వర్లు దంపతులే కారణమని రాజు అనుమానం పెంచుకున్నాడు. దీనికి తోడు పొలం అమ్మిన సొమ్ములో రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని రాజు అడిగితే వెంకటేశ్వర్లు నిరాకరించడంతో ఆ కక్ష కాస్తా పగగా మారింది. 2021 ఫిబ్రవరిలో షరీఫ్ నగర్‌కు వచ్చిన రాజు, వెంకటేశ్వర్లుపై కత్తితో విరుచుకుపడ్డాడు. కళ్లముందే భర్తను నరుకుతుంటే అడ్డువచ్చిన భార్య పుష్పరాణిని కూడా చంపాలనే క్రూరత్వంతో ఆమెపై కూడా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలి మరణించారు. న్యాయస్థానంలో నిలబడ్డ సాక్ష్యం: కర్నూలు 4వ పట్టణ పోలీసులు ఈ కేసును సవాలుగా తీసుకున్నారు. అప్పటి దర్యాప్తు అధికారి శ్రీనివాస్ రెడ్డి పకడ్బందీగా ఆధారాలు సేకరించి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షిస్తూ, నిందితులకు శిక్ష పడేలా దిశానిర్దేశం చేశారు. కోర్టు ట్రయల్ సమయంలో ప్రస్తుత సి.ఐ విక్రమసింహ, కోర్టు కానిస్టేబుళ్లు వెంకటరమణ, ఈశ్వర్ సాక్షులను సకాలంలో హాజరుపరిచి నేరాన్ని నిరూపించడంలో కీలక పాత్ర పోషించారు. పబ్లిక్ ప్రాసెక్యూటర్ రంగా రవి వినిపించిన వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, నిందితుడికి హత్య నేరం కింద జీవిత ఖైదు, హత్యాయత్నం కింద 3 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు. ఖైదీకి కటకటాలే గతి: న్యాయం ఆలస్యమైనా లభించిందని బాధితురాలు పుష్పరాణి కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసుల సమన్వయం, న్యాయస్థానం కఠిన తీర్పు నేరగాళ్లకు హెచ్చరికగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మట్టి తవ్వకాలపై తెదేపా వర్గాల ఘర్షణ



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరులోని సర్వే నంబర్ 296లో మట్టి తవ్వకాల తో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ భూమి ప్రభుత్వ భూమిగా నమోదై ఉండటమే కాకుండా కోర్టు పరిధిలో కేసునంబర్ 28428/2025 మరియు సర్వే నంబర్ 296 గతం లో సోమశిల ముంపు గ్రామస్తులకు ఇల్లు పట్టాలు ఇచ్చారు.ఈ నేపథ్యంలో ఆదివారం నాడు యంత్రాన్ని తెప్పించి రహదారి నిర్మాణానికి అవసరమని అనుమానాస్పదంగా తవ్వకాలు ప్రారంభించారు. గ్రామంలోని యువ నాయకుడు వెంటనే అడ్డుకున్నారు. "కోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో అనధికారిక తవ్వకాలు జరగడం నేరం" అని ఆయన ప్రకటించారు. వెంటనే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం, సంఘటన స్థలంలో ఉద్రిక్తత పెరగడానికి కారణమయ్యింది. "ఎ=ూ వచ్చాక కూడా సాయంత్రానికి మళ్లీ తవ్వకాలు మొదలయ్యాయి" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ సర్వే నంబర్‌లో పేదలకు ఇల్లు పట్టాలు ఇచ్చారని వారు హెచ్చరిస్తున్నారు. రాజకీయంగా ఈ సంఘటన రెండు వర్గాల ఘాటైన వాగ్వాదానికి దారి తీసింది. ఒకవర్గం "ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి, అభివృద్ధి పనులు అడ్డుకోవడం అసూయే" అని ఘాటుగా వాదిస్తుండగా, ప్రత్యర్థి వర్గం "ఇది ప్రభుత్వ భూమి, కోర్టు పరిధిలో ఉన్న భూమిని తవ్వడం నేరం" అని సమాధానం ఇచ్చింది. వాదనలు పది అబద్ధాల్లా పరస్పరం విరుస్తూ, పరిస్థితిని మరింత ఉద్రిక్తతకు తీసుకెళ్లాయి. "అనుమతులు తీసుకున్నాం" అనే వాదనకు "మట్టి అమ్మకాల కోసమే" అనే ఆరోపణలు వచ్చాయి. ప్రతి వాదనలోని ఘాటైన భిన్నత పరిస్థితిని మరింత పెంచింది.భూ హక్కుల కోణంలో, గతంలో ఇల్లు పట్టాలు ఇచ్చిన భూమిని తిరిగి తవ్వడం పట్ల పట్టాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని (పల్లె వెలుగు):**



ఈరోజు బి టి ఏ జిల్లా అధ్యక్షులు & ఏపీ జేఏసీ కర్నూలు జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 20నెలలు గడుస్తుంది కానీ ఇంతవరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల కార్మికుల సమస్యలు కనీసం ఉసెత్తడం లేదని అధికారం కోసం లేని, పోనీ కళ్ళబోల్లి మాటలు చెప్పి ఇంతవరకు ఒక డి ఎ ఇచ్చి చేతులు దులుపుకుందని వెంటనే ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు మీద దృష్టి సారించి పెండింగ్ డి ఎ లు చెల్లించి, 12వ పి ఆర్ సి కమిషన్ ను నియమించాలని అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులమీద ఒత్తిడులు లేకుండా చూడాలన్నారు లేని పక్షంలో బి టి ఏ, ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేసి ఛలో అమరావతికి పిలుపు నిచ్చి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని ఆయన అన్నారు కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యల దృష్టి సారించాలని హితవు పలికారు.

# మహిమాన్వితుడు దేవనకొండ మూగితాత

దేవనకొండ లో ఘనంగా ముగితాత ఉరుసు సంబరాలు

ఉరుసు కార్యక్రమాల్లో పాల్గొన్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి





**ఆదోని (పల్లె వెలుగు):**

దేవనకొండ నియోజకవర్గంలోని దేవనకొండ మండలంలో శ్రీ మూగితాత ఉరుసు సంబరాలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి పాల్గొని దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిమాన్వితుడు శ్రీ మూగి తాత అని కొలిచేవారికి కొంగుబంగారమై భక్తుల పాలిట తమ ఇంటి దైవమైన మూగి తాత ఆశీస్సులు ఆలూరు నియోజకవర్గం ప్రజలపై జిల్లా ప్రజలపై మెండుగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు, ఈ సందర్భంగా యువత పలు సామూహిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడల్లో ఉత్సాహవంతంగా పాల్గొని దేవనకొండ పేరును రాష్ట్ర నల దిశల చాటాలని యువతకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల వైకాపా నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, జడ్పీటీసీ కిట్టు, సర్పంచ్ అరుణకుమార్, రామాంజనేయులు, నరేష్,యువకులు హాజరయ్యారు.

## దరఖాస్తుల గందరగోళం: కలెక్టరేట్ ముట్టడి!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



ఉచిత విద్యపై ప్రైవేట్ స్కూళ్ల నిర్లక్ష్యం.. కలెక్టర్ కు విన్నవించిన పేరెంట్స్ పోరాట సమితి. మార్చి 10తో ముగియనున్న గడువు.. అధికారుల తీరుపై ఆగ్రహం. రెండే రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం – జిల్లా కలెక్టర్ భరోసా. 2025 తరహాలోనే ఉచిత సీట్ల కేటాయింపు జరగాలి: చామకూర వీరప్ప. విద్యా హక్కు చట్టం కింద పేద విద్యార్థులకు దక్కాల్సిన ఉచిత విద్యపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ పేరెంట్స్ పోరాట సమితి' సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. అవకతవకలపై ధ్వజం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ≂జు పథకంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉంది. అయితే, కర్నూలు జిల్లాలో ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పోరాట సమితి ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తులకు మార్చి 10 ఆఖరి తేదీ అయినప్పటికీ, అధికారులు మరియు స్కూల్ యాజమాన్యాల మధ్య సమన్వయం లేకపోవడంతో వేలాది మంది విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ సానుకూల స్పందన: బాధిత తల్లిదండ్రుల గోడును విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. జిల్లా విద్యాశాఖ అధికారులతో (ఙజూ) ఫోన్లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ఆరా తీశారు. "వచ్చే రెండు రోజుల్లో అన్ని సాంకేతిక మరియు పరిపాలనాపరమైన సమస్యలను పరిష్కరిస్తాం. 2025 విద్యాసంవత్సరం తరహాలోనే ఈ ఏడాది కూడా అర్హులైన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా చూస్తాం" అని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాల్గొన్న ప్రతినిధులు: ఈ కార్యక్రమంలో ≂జు పేరెంట్స్ పోరాట సమితి సభ్యులు చామకూర వీరప్ప, కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గడువు ముగిసేలోగా పోర్టల్‌ను సరిచేయాలని, ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవితేజ, నాగేష్, ప్రసాద్, సుధీర్, లక్ష్మణ్, షణ్ముఖ మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుటాలమ్మ క్షేత్రంలో మొదలైన బ్రహ్మోత్సవాలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 2 పల్లె వెలుగు**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామ తీర్థ పుటాలమ్మ క్షేత్రములో శనివారం నుండి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. కలశ స్థాపన, ఉత్సవ ధ్వజారోహణ, చక్ర పెరుమాళ్ళ ఉత్సవం కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఆదివారం సూర్యప్రభ చంద్రబాబు వాహనంలో స్వామివారు దర్శనమిచ్చారు. సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం తదుపరి శేష వాహనం జరగనుంది. మంగళవారం దీక్షా హోమం, హనుమంతు వాహనం, బుధవారం దీక్ష హోమం ,పూర్ణాహుతి, గరుడోత్సవం, ఆదివారం వసంతోత్సవము శ్రీవారి పానుపు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవస్థానం వారి ఆధ్వర్యంలో మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా మనోహర్ (మణి)బ్రహ్మోత్సవ కాలం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. దేవస్థానం వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కార్యనిర్వహణాధికారి సాయి జయ చంద్రా రెడ్డి కోరారు. సోమవారం మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, యువ నాయకులు గంగుల భరత్ రెడ్డి లు పుటాలమ్మ క్షేత్రములో పూజలు నిర్వహించారు. వారితోపాటు నాసారి వెంకటేశ్వర్లు, అమర్ రెడ్డి, గంధం రాఘవరెడ్డిలు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ గా శ్రీనివాసులు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3**

ఎమ్మిగనూరు కడప జిల్లాలో జరిగిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ లు ప్రకటించారు.అందులో భాగంగా కర్నూలు జిల్లా కమిటీ ని కూడా ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడిగా ఎస్.బీసన్న,వైస్ ప్రెసిడెంట్ గా బి.కిరణ్ కుమార్ అలాగే జనరల్ సెక్రటరీ గా ఎమ్మిగనూరు కు చెందిన బోయపాటి శ్రీనివాసలను నియమించారు.ఈ సందర్భంగా బోయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఖాజావలి నా ఎంపిక కు ఎంతో సహకారం అందించారని రాష్ట్ర అధ్యక్షులు కూనపు రెడ్డి,శివ శంకర రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు చేస్తూ హీరో అల్లు అర్జున్ కి ఎమ్మిగనూరు కు మంచి పేరు తీసుకొస్తామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు అల్లు అర్జున్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ





**ఎంపీ నిదుల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు. శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల్లో ఎంపీ పస్తుపాటి నాగరాజు**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేసిన కర్నూలు ఎంపీ బస్తిపాటి. నాగరాజు, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ, ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,వాల్మీకి,దకార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బోజ్జమ్మ,రాష్ట్రటీడీపీ బీసీ కురవ సాధికారత కమిటీ డైరెక్టర్ చాగి.మల్లికార్జున రెడ్డి, కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 107వ రోజు రిలే నిరాహార దీక్ష






**ఆదోని (పల్లె వెలుగు):**

కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలు అభివృద్ధి కావాలంటే వలసల నివారణ జరగాలంటే, రైతుల ఆత్మహత్యలు తగ్గాలంటే, నాణ్యమైన వైద్యం అందక అంబులెన్స్ లో మరణాలు తగ్గాలంటే, విద్యార్థులు ఉన్నతమైన విద్య కోసం సుదూర ప్రాంతాలు వెళ్లి చదవడానికి ఆర్థిక వనరులు లేక మధ్యలోనే చదువులు ఆగిపోకుండా ఉండాలంటే, కార్మికులు వలసలు వెళ్లి ప్రమాదకరమైన పనుల్లో ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో వెళ్లి సరైన భద్రత సౌకర్యాలు లేక మరణాలు తగ్గాలంటే, ఎత్తిపోతల నీటి ప్రాజెక్టులు నిర్మాణము కాక రైతులు పొలాలు బీడు పొలాలుగా కాకుండా పంటల దిగుబడి పెంచుకోవడానికి నీటి సౌకర్యాల కోసం ప్రాజెక్టులు నిర్మాణం కావాలంటే, ఆదోని జిల్లాతోనే సాధ్యం కాబట్టి ఎటువంటి అభివృద్ధి నిధులు, అభివృద్ధి పథకాలు కోరుకోవడం లేదు కేవలం ఆదోని జిల్లాతోనే వారి అభివృద్ధి వారికి సమకూరుతుందని ప్రజలందరూ కోరుతున్నటువంటి చిరకాల ఆశ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదోని జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి ఈ ప్రాంతానికి నలభై కిలోమీటర్ల దూరంలో కలగట్ల గ్రామంలో ఆదోని జిల్లా సాధన ఉద్యమ నాయకులు ఆ సభలో మెమరండం ద్వారా వారి యొక్క ఆవేదనను వ్యక్తపరచడానికి వెళ్తే వారితో చెప్పినటువంటి మాట ఏమిటంటే ప్రజలు కోరుతున్నటువంటి మాట నిజం ప్రతి ఒక్క గుండె చప్పుడు ఆదోని జిల్లా కావాలని కోరుకున్నది మీరు ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఆదోని జిల్లా ప్రకటిస్తే మీ యొక్క పార్టీ ఉనికి ఈ ప్రాంతంలో చిరకాలం ఉంటుందని ఆదోని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులుగా మేము 107వ రోజు రిలే నిరాహార దీక్ష సందర్భంగా మీకు తెలియజేస్తున్నాం. ఆదోని జిల్లా ప్రకటించాలని 107వ రోజు రిలే నిరాహారదీక్షకు మద్దతుగా దిబ్బనకల్లు ఉసేనప్ప,భూదెప్ప, కుమార్ వైయస్సార్ నగర్,గోవిందు,వెంకటేష్ దీక్షలో కూర్చున్నారు. ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు ఆదోని జిల్లా జేఏసీగా ఈరోజు 107వ రిలే నిరాహార దీక్షను నడుపుతున్నటువంటి నాయకులు వైపి నాగరాజు, పగడాల కోదండ, వీరేష్, సుజ్ఞానమ్మ, చంద్ర బోస్, బండారి హనుమంతు, గుమ్మల బాలస్వామి, మలిగే రామలింగయ్య, గంగపుత్ర ప్రకాష్, జగదీష్, దాసరి నరేష్, దాసరి రామచంద్ర, దాసరి గోవిందరాజులు, జగన్ మాదిగ, వీరభద్ర స్వామి, రంగన్న తదితరులు పాల్గొని ఆదోని జిల్లా సాధన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మండగిరి పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమిపూజ

**కార్యక్రమంలో పాల్గొన్న వెల్లాల లలితమ్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలు రోడ్ల పనులకోసం బిజెపి నాయకురాలు మరియు ఆదోని 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యేగా డాక్టర్ పివి పార్థసారథి గెలిచిన 20నెలల కాలములో ఒక్క మండగిరి గ్రామములోనే దాదాపు రెండు కోట్ల రూపాయల పనులు జరిగాయని, తెలిపారు.పనిపాట లేని వైఎస్సార్ పార్టీ నాయకులు ఆదోని తాలూకాలో అభివృద్ధి లేదు, ఎమ్మెల్యే పార్థసారథి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి అంటూ కొంతమంది కళ్ళుండి చూడలేని వైసీపీ కబోది నాయకులు కేకలు




పెడుతూనే ఉంటారని అటువంటి వాటిని పట్టించుకోకుండా ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని ప్రజలకు రోజు రోజుకు దగ్గర అవుతూనే ఉన్నారని, ప్రతిపక్షాలు అబద్ధాలు చెప్పడం మానుకుని ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పార్థసారథి తో కలిసి రావాలని లలితమ్మ విజ్ఞప్తి చేశారు.మండగిరి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆదికృష్ణమ్మ , టిడిపి ఆదోని ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అన్నగారికి,జనసేన పార్టీ ఆదోని ఇంచార్జ్ మల్లప్ప అన్నగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుకుంటున్నానని లలితమ్మ తెలియచేసారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారుతీ మాజీ ఎంపిపి భర్త టిడిపి నాయకులు మురళి, బాబూరావు దేవేంద్ర,బిజెపి నాయకులు నాగేష్, మొదలైన వారు పాల్గొన్నారు..

# అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి : కలెక్టర్

**పల్లె వెలుగు మార్చి 3**

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్‌తో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా అర్జీలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సమస్యకు సంబంధించిన శాఖ జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తుందన్నారు. గడువు తీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండరాదన్నారు. జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. పిజిఆర్ఎస్‌లో సుమారు 200 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లో అర్జీలను స్వీకరించిన జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే




గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతుందన్నారు.

# మహానందిలో ఘనంగా 16 రోజుల పండగ







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం అనంతరం నిర్వహించే 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం క్షేత్రంలో అంకురార్పణకు విసర్జన కార్యక్రమాలు నిర్వహించి వేద పండితులు నాగేశ్వర శర్మ,హనుమంతరాయశర్మ వేదమంత్రాలతో ఆలయంలోని రుద్రగుండం పుష్కరిణిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవంగా రథసాల వద్దకు చేరుకొని రథానంగా దేవతలకు ఉద్వాసన పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని రథశాలకు భద్రపరిచారు.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర రెడ్డి, నీలకంఠేశ్వరరాజు, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జకాత్ ఇస్లాం సౌధానికి మూల స్తంభం




**దైవారాధన మార్గం జకాత్**

**మహానంది, పల్లె వెలుగు**

ముస్లింలు అతి పవిత్రంగా భావించే మాసం రంజాన్. మాసం. దైవ సన్నిధి నుండి వరాలు కురిసే మాసం?. రంజాన్ మాసం. రంజాన్ నెలలో 30 రోజుల పాటు ముస్లింలు ఉపవాసాలు పాటిస్తారు. ఈ నెలలో ప్రతి ముస్లిం పాపాలు మానుకొని పుణ్యాల వైపు అడుగులు వేసే ప్రయత్నం చేస్తుంటారు. అందులో భాగమే అల్లాహ్ ఆదేశం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపించిన మార్గంలో తమ తమ ఆస్తుల నుండి జకాత్ ఇవ్వడం పరిపాటి. ఇస్లాం మతంలో తన సంపదలో కొంత భాగాన్ని 2.5 శాతం పేదలకు, అవసరమున్న వారికి దానం చెయ్యడమే జకాత్ అత్యంత కీలకమైన అంశం.జకాత్ సంవత్సరంలో ఒకసారి చెల్లించవలసి ఉంటుంది.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు జకాత్‌ను విధిగా ఆచరించాలి. జకాత్ అంటే తమ ఏడాది సంపాదనలో రెండున్నర శాతాన్ని నిరుపేదలకోసం ఖర్చు పెట్టడం. జకాత్ అంటే పవిత్రత, పరిశుద్ధత అని కూడా అర్థం. నమాజ్‌లాగా జకాత్ కూడా విధిగా ఆచరించాల్సిన ధర్మం. దీని ద్వారా చేసే దైవారాధన అత్యుత్తమ మైనది. జకాత్ ద్వారా సంపన్నుల నుంచి వసూలు చేసిన ధనం నిరుపేదలకు చేరుతుంది. సత్యాన్ని విశ్వసించి, జకాత్ విధిని నెరవేర్చేవారికి ఎలాంటి దుఃఖం, భయం ఉండవని ఖురాన్ ప్రవచిస్తున్నది. ఆర్థిక స్తోమత కలిగిన ముస్లింలు తమ సంపద నుంచి విధిగా జకాత్ తీసిఅర్హులైన వారికి దానాలు చేయాలి. ముస్లింల ప్రాపంచిక వ్యామోహాన్ని నిర్మూలించి, వారి హృదయాల్లో దైవ ప్రేమను మొలకెత్తించేందుకు జకాత్‌ను ఏర్పాటుచేశారు. సమాజంలో ప్రజలందరికీ ఆర్థిక న్యాయాన్ని చేకూర్చాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం.మనుషుల మనుగడ కోసం అల్లాహ్ అనేక సంపదలను ప్రసాదించాడు. అందుకు గాను అల్లాహ్ పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి. ఆయన మనకు ఇచ్చిన సంపదల్లో కొంతభాగం పేదలైన తోటి మానవులకు అందించాలి. మన సంపదను జకాత్ ద్వారా సద్వినియోగం చేస్తేనే మనం దైవ ప్రసన్నతను పొందుతాం. జకాత్ వల్ల మనలో స్వార్థం, లోభం, అసూయ, ద్వేషం, దోపిడి లాంటి చెడు గుణాల నిర్మూలన జరుగుతుంది. ప్రేమ, పరోపకారం, త్యాగం, సానుభూతి, సహకారం, స్నేహం, చిత్తశుద్ధి, ఔదార్యం లాంటి సద్గుణాలు పెంపొందుతాయి. జకాత్ ఇచ్చే వ్యక్తి వయోజనుడై ఉండాలి. కనీస సంపదలు కలిగిన ధనవంతుడై ఉండాలి. సంపద లభించిన ఏడాది తర్వాత దానం చేయాలి. జకాత్ చేసేవారు అప్పులు చేసి ఉండకూడదు. అర్హులైన వారికి జకాత్ ఇస్తున్నప్పుడు జకాత్ ఇస్తున్నానని మనసులో సంకల్పించుకోవాలి. దానాన్ని స్వీకరించే వ్యక్తిని జకాత్ యజమానిగా భావించాలి.ధర్మ సంస్థాపన కోసం, ధర్మ ప్రచారం కోసం దైవ మార్గంలో చేసే పనులకు జకాత్ ఖర్చు చేయవచ్చు. సొంత పనులు చేయించుకొని వాటికి ప్రతిఫలంగా జకాత్ ఇవ్వకూడదు. ఏడున్నర తులాల బంగారం లేదా దానికి తగ్గ విలువైన సంపద ఏడాదిపాటు నిల్వ ఉన్న ప్రతీ ధనవంతుడూ విధిగా జకాత్ చెల్లించాలని ఖురాన్ పేర్కొన్నది.

# ప్రజలకు సేవలు సులభంగా అందాలి




**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 19 అర్జీలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 19 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని..1. సుంకేసుల రోడ్డులోని వసంత రెసిడెన్సీ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని, స్థానికులు ముంతాజ్ బేగం, మాధవిలత ఫిర్యాదు చేశారు. 2. శ్రీనగర్ నందు డ్రైనేజీ కాలువ నిర్మించాలని స్థానికులు రయోషా జబిన్, రాధికా, తదితరులు పాల్గొన్నారు. 3. మహావీర్ నగర్ డ్రైనేజీ కాలువ పొడిగించాలని స్థానికులు శేషిరెడ్డి, శంకరయ్య విన్నవించారు. 4. బృందావన్ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారించాలని స్థానికులు యు.వెంకటేశ్వర్లు కోరారు. 5. సుద్దవాగు నందు పూడిక వ్యర్థాలను తొలగించాలని స్థానికులు స్థానికులు శేఖర్, రేణుక,



సోమయ్య, తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, మెప్మా పిడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మార్పు మంచికేనా

**వెల్దండ మార్చి 03 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45 శాతానికి పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు ప్రముఖ సామాజిక కార్యకర్త రామాంజనేయులు. సోమవారం మండల కేంద్రంలో ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం అంటే.. మార్కుల శాతాన్ని పెంచడమేనా అని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చాలా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, మొదటగా మానసిక ప్రశాంతతను కలిగించేందుకు యోగా, చదువుపై మక్కువ కలిగేందుకు ప్రతీ వారం విద్యావేత్తలతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కమిటీ వేశామనీ.. అమెరికా, వియత్నాం, మలేషియా దేశాలలో పర్యటించి నివేదిక సమర్పించామన్నారు. కానీ అక్కడ స్కూల్లో ఉన్నటువంటి సదుపాయాలు మనదేశంలో, రాష్ట్రంలో ఉన్నాయా అని ప్రశ్నించారు. 1 నుండి 5 తరగతుల వరకు ఓకే ఉపాధ్యాయున్ని నియమించి.. అన్ని సబ్జెక్టులను బోధించడం ఎలా సాధ్యమని అన్నారు. ప్రభుత్వ బడులలో10వ తరగతి విద్యార్థులు 5 తరగతి పుస్తకాలు చదువలేక పోతున్నారంటే.. దానికి కారణం ప్రభుత్వాలే కదా అని ప్రశ్నించారు. విద్యార్థులు మానసిక వికాసం పెరగాలంటే.. క్రీడలకు, మానసి ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి, డ్రాయింగ్ ఇలా ప్రతీ విభాగానికి టీచర్లను ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## పది కోట్లు డెబ్బై లక్షలతో వైద్య సదుపాయాల విస్తరణ



**(పల్లె వెలుగు దినపత్రిక):**

గిరిజనులకు కొండంత అండగా ప్రభుత్వం/ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. మన్యంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చర్ల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పది కోట్లు డెబ్బై లక్షల రూపాయల వ్యయంతో 30 పడకల అత్యాధునిక ఆసుపత్రిగా అభివృద్ధి చేసే పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూమిపూజ చేశారు. దశాబ్ద కాలంగా గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితిని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోందని మంత్రి తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యలకే జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్ల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక పరికరాలతో పాటు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను మంత్రి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యం, మందుల సరఫరా గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో వైద్య సేవలకు మంచి పేరుందని, ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్, శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారి, వైద్యులు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. గిరిజనులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## తెలంగాణ జాగృతిలోకి క్యాబ్స్ యజమానులు, డ్రైవర్ల సంఘం నేత

**ఎం.ఎ. ఫహీం బృందంతో చేరిక**

**కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత**

**(పల్లె వెలుగు దినపత్రిక):**



తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ. ఫహీం తన బృందంతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎం.ఎ. ఫహీం మరియు ఆయన బృందానికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్యాబ్ యజమానులు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఫహీం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ సంఘం సభ్యులతో కలిసి తెలంగాణ జాగృతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చేరికతో సంస్థ మరింత బలోపేతం అవుతుందని నేతలు అభిప్రాయపడ్డారు.

# మాట్వాడ ఈద్గా అభివృద్ధికి కోటి రూపాయల పనులకు శంకుస్థాపన

**పోతన నగర్ రోడ్డులో మౌలిక సదుపాయాల విస్తరణ**

**కొండా సురేఖ, నాయిని రాజేందర్ రెడ్డి, గుండు సుధారాణి పాల్గొన్నారు**



(పల్లె వెలుగు దినపత్రిక):
గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పరిధిలోని పోతన నగర్ రోడ్డులో ఉన్న మాట్వాడ ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఒక కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈద్గా పరిసరాల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు రహదారి, డ్రైనేజ్, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకలైన ప్రార్థనా స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత స్థానికులకు సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహానగరాలకు దీటుగా హర్ష గ్రానైట్స్ ప్రారంభం అభినందనీయం



మహానగరాలకు దీటుగా హర్ష గ్రానైట్స్ ప్రారంభం అభినందనీయం అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన హర్ష గ్రానైట్స్ మార్బుల్స్ టైల్స్ షోరూం గోదామును వారు ప్రారంభించి మాట్లాడారు. దాదాపు 150 రకాలతో మహానగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో మార్బుల్స్ టైల్స్ షో రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్క్వేర్ ఫీట్ రూ 33నుంచి 133వరకు ఉంచడం జరిగిందన్నారు. నిర్వాహకులకు నాగోల్ లో కేంద్రం ఉండడంతో సూర్యాపేటలో కూడా ఉండాలని ఆలోచనతో ట్రాన్స్పోర్ట్ ఇబ్బందిని నివారించేందుకు ఇక్కడే షోరూం గోదాం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అతిపెద్ద విస్తీర్ణంలో అందరి అభిరుచి మేరకు హర్ష గ్రానైట్ మార్బుల్ టేల్స్ షోరూం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, రావుల రాంబాబు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, సర్పంచ్ భూక్య రాజు నాయక్, నిర్వాహకులు శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పథకానికి శంకుస్థాపన



కె.గంగవరం మండలం మసకపల్లి గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించే మంచినీటి పథకానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుంచి ఈ పథకాదనికి రూ.60 లక్షలు కేటాయించడం అభినందనీయమన్నారు. కాకినాడ రూరల్ వాకలపూడిలో అధునాతన ఆసుపత్రిని సైతం ఏర్పాటు చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించడం శుభపరిణామమని తెలిపారు.కాకినాడ రూరల్ వాకలపూడిలో అధునాతన ఆసుపత్రిని సైతం ఏర్పాటు చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించడం శుభపరిణామమని తెలిపారు. ఈ నీటి పథకం గ్రామాల అభివృద్ధికి భగీరథ ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థలపై హిందూత్వ స్వారీ

**మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):**

కొన్ని తరగతులకు చెందిన లబ్ధిదారులకు నగదు బదిలీ ప్రయోజనాలను ఇక వదులుకోవలసి వుంటుందనే తరహాలో ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నిశితమైన, సుస్పష్టమైన ప్రకటన చేశారు. సరైన రీతిలోనే దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అందుకు బదులుగా ప్రభుత్వాలు శాశ్వత ఆస్తులు సమకూర్చడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. అసలు ప్రజా సంక్షేమం కోసం సోషలిస్టు దేశాలు తీసుకున్న చొరవ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పెట్టుబడిదారీ ప్రజాస్వామికంలో సంక్షేమ రాజ్యం అన్న భావన రావడానికి కారణమైంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలన్నిటిలోనూ ప్రత్యేకించి పాశ్చాత్య దేశాలలో సంక్షేమం అనే భావన రావడానికి వెనక మూలం ఇదే. లక్షిత వర్గాలకు నగదు బదిలీ అన్నది ఈ విధమైన విధాన క్రమంలోనే రూపొందింది. కొన్ని సందర్భాలలో అది వక్రీకరణలకూ గురైంది. అయినప్పటికీ మొత్తం మీద ఆ తరహా నగదు బదిలీలకు ఆమోదం లభించింది. యుద్ధానంతర ప్రజాస్వామిక వ్యవస్థలలో అలాంటి కేటాయింపులు బడ్జెట్ ప్రక్రియలో అంతర్భాగంగా ఆమోదం పొందాయి. పెట్టుబడిదారీ రాజ్యాల రాజ్యాంగ క్రమంలో శాసన, పాలనా, న్యాయ వ్యవస్థలనేవాటి మధ్య స్పష్టమైన అధికార విభజన వుంది. పాలనా వ్యవస్థలో తనిఖీలు, సమతుల్యతల కోణం నుంచి చూస్తే ఈ అంగాల మధ్య ఖచ్చితమైన పని విభజన రాజ్యాంగ ప్రక్రియలో ఒక తప్పనిసరి నిర్దేశం. స్పష్టమైన విభజన రెండవ ప్రపంచ యుద్ధం ఫలితాల నేపథ్యంలో ఉల్లేఖించబడిన భారత రాజ్యాంగం ప్రకారం బడ్జెట్ రూపకల్పన పూర్తిగా శాసన వ్యవస్థకు మాత్రమే సంబంధించిన అధికారం. రాజకీయాధికారంతో కార్యనిర్వాహక వర్గం ప్రతిపాదించే దాన్ని శాసనవ్యవస్థ ఆమోదించవలసి వుంటుంది. తాము భవిష్యత్తులో తీసుకువచ్చే బడ్జెట్ ప్రతిపాదన సవివరంగా కాకున్నా రేఖామాత్రంగా ఎన్నికల సమయంలోనే చెప్పడం జరుగుతుందనేది బాగా తెలిసిన విషయమే. అది ప్రజాస్వామిక ప్రక్రియను మరింత లోతుగా వేళ్లూనేలా చేసి సుసంపన్నం గావిస్తుంది. పూర్తిగా శాసన వ్యవస్థకూ పాలనాధికార వ్యవస్థకు సంబంధించిన ఇలాంటి అంశంలో న్యాయ వ్యవస్థ తలదూర్చడానికి అవకాశమే లేదు. అయితే మతతత్వ కార్పొరేట్ కూటమి చేతుల్లో అత్యధికంగా అధికార కేంద్రీకరణ, విధాన నిర్దేశం పోగుపడిన ఈ తరుణంలో సిజెఐ ఆ విభజన రేఖను అతిక్రమించినట్టు కనిపిస్తుంది. ఈ విధమైన అతిక్రమణ రాజ్యాంగం నిర్దేశించిన ప్రక్రియను ఉల్లంఘించడమే అవుతుంది. రాజ్యంగ ఏర్పాట్లలోని అధికారాల విభజనలను, సమతుల్యతను చిందరవందర చేస్తుంది. అందువల్లనే సిజెఐ అభిప్రాయాలు రాజ్యాంగ ప్రక్రియను తీవ్రంగా దెబ్బకొట్టినట్టవుతుంది. ఇప్పుడు మనం చూస్తున్న ధోరణులకు ఇది మచ్చుతునక వంటిదే. హిందూత్వ భావనలు సర్వాన్ని ఆక్రమించేసిన ప్రస్తుత వాతావరణంలో ఇలాంటి అతిక్రమణలు నిత్యకృత్యంగా మారాయి. నిజం చెప్పాలంటే హిందూత్వ శక్తుల ఒత్తిడితో అధికార వ్యవస్థ తక్కిన రెండు వ్యవస్థలను నొప్పిస్తూ వాటి ఉనికినే హరిస్తున్నది. న్యాయ వ్యవస్థతో సహా మిగిలిన స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలన్నిటినీ బలహీనపర్చడమే గాక తూట్లు పొడుస్తున్న ధోరణి ఇదే. 'సర్' విషయంలో ఏమైంది? భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్-సర్) నిర్వహించాలని నిర్ణయించినపుడు ఇదే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించి దూరంగా వుండిపోయిన తీరుకు సిజెఐ ప్రస్తుత వ్యాఖ్యలు పూర్తి విరుద్ధంగా వున్నాయి. 'సర్' ప్రక్రియకు తీసుకున్న నమూనా, అనుసరించిన పద్ధతుల కారణంగా ఆరు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో కోటీ 70 లక్షల మంది ఓటర్లు తుది జాబితాల నుంచి తొలగించబడినట్టు పత్రికలు వెల్లడించాయి. దేశవ్యాపితంగా ఈ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేసరికి తొలగించబడే ఓటర్ల సంఖ్య మరెంత వుంటుందో తెలుసుకోవడానికి ఇదొక సంకేతం మాత్రమే. ఇక్కడ గమనించాల్సిందేమంటే ఓటు హక్కు ఒక రాజ్యాంగ హక్కు అని ఇదే సుప్రీంకోర్టు ఆమోదించిన విషయం. కానీ అది పూర్తిగా ఎన్నికల సంఘం విచక్షణాధికారమైనందున ఇతర రాజ్యాంగ వ్యవస్థల స్వతంత్రతను దెబ్బ తీయరాదనే వాదనే సుప్రీం కోర్టు జోక్యం చేసుకోకుండా వుండిపోవడానికి కారణమైంది. కానీ ఆసక్తికరమైంది ఏమంటే ఆ విధంగా ఓటర్ల తొలగింపు తీరు మాత్రం ఈ సమయంలో రాజకీయ పాలనా వ్యవస్థకు అతి ముఖ్యమైన ఒక అధినేతగా వున్న అమిత్ షా మాట ప్రకారం నడిచినట్టు కనిపిస్తుంది. గాలించు, తొలగించు, తరలించు అనే ఆలోచనా ధోరణినే ప్రతిబింబిస్తుంది. ఓటర్ల జాబితాలన్నీ చొరబాటుదారులతో నిండి వున్నాయంటున్న హిందూత్వ ప్రచారాన్ని, తగు పత్రాలు లేని ప్రతి పౌరుడినీ ఒక చొరబాటుదారుగా చూసే ధోరణిని ప్రతిబింబించింది. అయితే పౌరసత్వ నిర్ధారణ పూర్తిగా హోం శాఖ నాయకత్వంలోనే జరగాలని పార్లమెంటు వాస్తవీకరించిన రాజ్యాంగం పౌరసత్వ సవరణ చట్టం ఆమోదించడం ద్వారా రాజ్యాంగం చెబుతున్నప్పటికీ ఇలా జరిగిపోతున్నది. అసలైన ప్రమాదం ఏమైనా కేవలం ఇసిఐ మంకుపట్టు మాత్రమేగాక సుప్రీంకోర్టు తిరస్కారం కూడా ఆందోళన కలిగిస్తున్నది. సర్ ప్రక్రియ పట్ల తీవ్ర నిరసన పెరిగిపోతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టును న్యాయంగా జోక్యం చేసుకోవాలని, పౌరుల రాజ్యాంగ హక్కులను కాపాడాలనీ కోరాయి. అయితే ఏ రీతి, నీతి చూపకుండానే సుప్రీంకోర్టు నిర్ణయాత్మక జోక్యానికి నిరాకరించింది. ఇక పౌరసత్వ నిర్ధారణ హక్కును ఇసిఐ బలవంతంగా



కబళించడానికి చేసిన ప్రయత్నాన్ని ప్రశ్నించడం సంగతి సరేసరి. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఓటర్ల తొలగింపునకు ఉద్దేశించిన ఫారం 7ను చాలా తప్పుడు పద్ధతుల్లో దుర్వినియోగం చేయడాన్ని మనం చూడవలసి వచ్చిందంటే కారణమదే. ఇది ఊహించిన ఫలితమే. మతపరమైన మైనారిటీలు అనేకమంది పేర్లు పెద్ద సంఖ్యలో తొలగించబడినాయి. వేర్వేరు వ్యవస్థలను హిందూత్వ భావనా ధోరణి ఆవరించిన తీరుకు ఇది చాలా స్పష్టమైన సంకేతం. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడుగా వున్న రాహుల్ గాంధీ జోక్యం చేసుకోవడాన్ని జాతీయ భద్రతకు అతి పెద్ద ప్రమాదంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు అభివర్ణించడం ఇందుకో కఠోరమైన వ్యక్తీకరణ. ఇది శాసనవ్యవస్థ స్వతంత్రత అనే సూత్రాన్ని పచ్చిగా తిరస్కరించిన ఫలితమే. ఎందుకంటే ప్రతిపక్ష నేత స్థానం చట్టసభ స్వతంత్రతకు ప్రతీక. వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయకుండా హిందూత్వ పోకడ పూర్తిగా విచ్ఛిన్నం చేస్తున్నదని పగటి వెలుగులా సుస్పష్టంగా తెలిసిపోతున్నది. క్లుప్తంగా చెప్పాలంటే రాజకీయ ప్రక్రియలో నయా ఫాసిస్టు ప్రక్రియల ప్రవేశం సారాంశంగా వుంది. దేశానికి ప్రజలకూ ప్రజాతంత్ర గణతంత్ర రాజ్యానికి ఇదే ప్రాణాంతక ప్రమాదమవుతున్నది. గమనించాల్సిందేమంటే ఓటు హక్కు ఒక రాజ్యాంగ హక్కు అని ఇదే సుప్రీంకోర్టు ఆమోదించిన విషయం. కానీ అది పూర్తిగా ఎన్నికల సంఘం విచక్షణాధికారమైనందున ఇతర రాజ్యాంగ వ్యవస్థల స్వతంత్రతను దెబ్బ తీయరాదనే వాదనే సుప్రీం కోర్టు జోక్యం చేసుకోకుండా వుండిపోవడానికి కారణమైంది. కానీ ఆసక్తికరమైంది ఏమంటే ఆ విధంగా ఓటర్ల తొలగింపు తీరు మాత్రం ఈ సమయంలో రాజకీయ పాలనా వ్యవస్థకు అతి ముఖ్యమైన ఒక అధినేతగా వున్న అమిత్ షా మాట ప్రకారం నడిచినట్టు కనిపిస్తుంది. వ్యవస్థల అధికారాలను కుదించేందుకు జరిగే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకోవడానికి మనం సిద్ధం కావాలి. అవే ఉత్తరోత్తరా మన రాజ్యాంగం స్వరూపాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయి.హిందూత్వ ప్రచారాన్ని, తగు పత్రాలు లేని ప్రతి పౌరుడినీ ఒక చొరబాటుదారుగా చూసే ధోరణిని ప్రతిబింబించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వమే హైదరాబాద్‌ను కుప్పకూల్చింది : కేటీఆర్

**మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అధోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెట్టివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నగర ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన సాగుతోందని ఆరోపించారు. హైదరాబాద్ పార్టీ నేతలతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధానిలో పారిశుధ్యం నుంచి ప్రజా రవాణా వరకు అన్ని రంగాల్లో పరిస్థితి దిగజారిందని కేటీఆర్ అన్నారు. దోమల నివారణలో వైఫల్యం, కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దామని కేటీఆర్ గుర్తు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, మెరుగైన పారిశుధ్యం, ప్రజా రవాణా వంటి అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన నగర సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా పార్టీ కార్యకలాపాల సమన్వయానికి వివిధ బాధ్యతలను నేతలకు



అప్పగించినట్లు వెల్లడించారు. నగర ప్రజల ఆకాంక్షలను పరిరక్షించేందుకు, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అన్ని విధాలా పోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మధ్యప్రాచ్య ఉద్రిక్తతల మధ్య తెలంగాణ పౌరులకు అండగా ప్రభుత్వం

-న్యూఢిల్లీలో 24 గంటల నియంత్రణ కేంద్రం ఏర్పాటు

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల భద్రత కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ



పౌరులు, అలాగే వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని సమగ్రంగా సేకరిస్తూ అవసరమైన సహాయ చర్యలకు సమన్వయం చేస్తున్నారు. ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు లేదా తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్నా న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పనిచేస్తున్న నియంత్రణ కేంద్రాన్ని సంప్రదించవచ్చని ప్రభుత్వం వెల్లడించింది. ఈ కేంద్రం ద్వారా అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు, సహాయ సహకారాలు అందించబడతాయని పేర్కొన్నారు. నియంత్రణ కేంద్రానికి సంప్రదించాల్సిన ఫోన్ సంఖ్యలు ఇలా ఉన్నాయి: శ్రీమతి వందన బరువా 9871999044, శ్రీ సీహెచ్ చక్రవర్తి 9958322143, శ్రీ జావేద్ హుస్సేన్ 9910014749, శ్రీ రక్షిత్ నాయక్ 9643723157. మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# పాల డైరీలపై మెరుపు దాడులు







ఆదోనిలో పాల డైరీలపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు.

**ఆదోని (పల్లె వెలుగు):**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాలపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆదోని పట్టణంలోని పలు పాల డైరీలపై జిల్లా ఆహార భద్రత అధికారి (ఐఖీూ) రాజగోపాల్ రావు నేతృత్వంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నెల రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రవ్యాప్త తనిఖీలకు ఆదేశించింది. తనిఖీలు చేసిన ప్రాంతాలు పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలోని నాగరాజ్ మిల్క్ పార్లర్. గణేష్ సర్కిల్ వద్ద ఉన్న తిరుమల డైరీ.కౌడల్పేటలోని పల్లె పాలు విక్రయ కేంద్రం.ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని.ప్రతి డైరీ నుండి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు రాజగోపాల్ రావు,తెలిపారు. ఈ దాడుల సందర్భంగా అధికారులు పాల నాణ్యతను పరిశీలించి, పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను సేకరించారు. నిబంధనలు అతిక్రమిస్తే డైరీల లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రావుతో పాటు ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షుడు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఈసా భాష కూడా పాల్గొని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 3**

ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి (ూఖా జవీ=ఖీ) చెక్కులను ఎమ్మిగనూరు నియోజకవర్గ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూడు మండలాలు మరియు పట్టణానికి చెందిన మొత్తం 34 మంది లబ్ధిదారులకు రూ.16,71,356 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గత 20 నెలల కాలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 235 మంది లబ్ధిదారులకు రూ.1.86 కోట్ల ఆర్థిక సహాయం అందించబడినట్లు తెలిపారు. అలాగే ప్రమాదాల్లో దురదృష్టవశాత్తు మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ సభ్యత్వ బీమా క్లెయిమ్‌లను కూడా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. నామినీ బ్యాంకు ఖాతాలకు నేరుగా రూ.5 లక్షల చొప్పున జమ అయ్యే విధంగా మొత్తం 7 క్లెయిమ్‌లు, రూ. 35లక్షలు ఎమ్మిగనూరు నియోజకవర్గానికి మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమయంలో భారీ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తన కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ సభ్యత్వ బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పీఆర్టీయు భవన స్థల కేటాయింపుకు కృషి చేస్తా




ఆత్మకూర్ ఎస్ ఏ వి కే తండ ఉపాధ్యాయురాలు తంగెళ్ల పద్మ పదవీ విరమణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగులపై చిత్తశుద్ధితో ఉందని వారి ప్రతి సమస్యను పరిష్కరించదానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని టీచర్స్ శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి , ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో ఆత్మకూరు మండలం ఏవీకే తండా పాఠశాల ఉపాధ్యాయురాలు తంగేళ్ళ పద్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో అత్యధిక మంది ఉపాధ్యాయులు ఉద్యోగులు కాంగ్రెస్ అభిమానులు ఉన్నారని ఇటీవల జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో వారంతా భాగస్వాములయ్యారని అన్నారు. ప్రభుత్వంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిఆర్టియు భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని అన్నారు. గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దున తంగేళ్ల పద్మ నేడు పదవి విరమణ పొందడం అభినందనియమన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉత్తమ విద్య అందించేందుకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆమె బావి జీవితం సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ ఆమెకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ లు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయం

వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి



జర్నలిస్ట్ లు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని వెన్నెల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి, వైదురాలు దివ్య, ఆసుపత్రి నిర్వాహకులు బయ్య దయాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి ఈసీజీ, బీపీ, షుగర్, ఊపిరితిత్తులకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని బాలుర హైస్కూల్లో ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో ప్రభుత్వాలు మార్చే శక్తి జర్నలిస్టులకు ఉందని, నిరంతరం న్యూస్ కవరేజ్ కొరకు వెళుతుంటారని కాబట్టి ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను స్క్రీనింగ్ చేస్తే ఆరోగ్య సమస్యలను గుర్తించి నయం చేసే ఛాన్స్ ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టి యు డబ్ల్యు జె, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం శుభపరిణామమని అన్నారు. టి యు డబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఎలాంటి వేతనాలు లేకున్న జీవితాలను పణంగా పెట్టి ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల కు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆసుపత్రి నిర్వాహకులకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి ఫిట్నెస్ కలిగి ఉండాలని కోరారు. టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా 24 గంటలు ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వైద్య శిబిరం ఏర్పాటు మంచి ఆలోచన అని తెలిపారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే 143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య యాదవ్, సీనియర్ జర్నలిస్టు, జహంగీర్ సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాసరెడ్డి, బచ్చు పురుషోత్తం, వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య గౌడ్, గుంటి శ్రీను, పెనుగొండ మల్లికార్జున్, కొండ్లె కృష్ణయ్య, మామిడి శంకర్, తండు వెంకన్న గౌడ్, దోసపాటి అజయ్ కుమార్, వాసా చంద్రశేఖర్, జహీర్, శ్రీనివాస్, సుమన్, రమేష్, సూర్య,వెన్నె ల ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, మధు,చైతన్య, రియాజ్, రేష్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించినందుకు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు ఎవరికైనా వెన్నెల ఆసుపత్రిలో ఓపి ఫీజు లేకుండా ఉచితంగా చూస్తామని డాక్టర్ నరేష్ నిర్వాకులు దయాకర్ హామీ ఇచ్చారు.

## వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం లభిస్తోందని, సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉల్లాస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం2020లో భాగంగా 'ఉల్లాస్' (సమాజంలో ప్రతి ఒక్కరికీ జీవితాంత విద్యాభ్యాస అవగాహన) పేరుతో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గతంలో అమలులో ఉన్న సాక్షర భారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉల్లాస్ అక్షరఆంధ్ర పేరుతో రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. 15 ఏళ్లకు పైబడిన వయోజనుల్లో, ముఖ్యంగా మహిళల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి వారికి అక్షరజ్ఞానం కల్పించడం, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి ఓపెన్ పది, ఇంటర్ తరగతుల్లో చేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంఎం సుధాకర్, ఎస్ఈ రమణమూర్తి, ఎమ్ఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే

మద్యం తాగి నాలో నడిపితే జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు జరిమానా.

ఆదోని (పల్లె వెలుగు):

మద్యం మత్తులో వాహనాలు నడిపినవారికి జైలుశిక్ష, లేదా 10,000/ రూపాయల జరిమానా విధించిన ఆదోని ఫస్ట్ అడిషనల్ జడ్జ్ తీర్పు తీర్పునిచ్చారు. రాజశ్రీ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు, తాలూకా సిఐ నల్లప్ప సూచనలతో, మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నందు పట్టుబడిన 4 వ్యక్తులను, ఈ రోజు ఆదోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రామాంజనేయులు వారి సిబ్బందితో పాటు కోర్టు నందు హాజరుపరచగా, విచారించినటువంటి జడ్జి ఇద్దరికి 7 రోజులు మరియు ఒకరికి 10 రోజులు రిమాండ్ విధిస్తూ ఆదోని సబ్ జైలుకు తరలించడం జరిగింది, మరియు ఒకరికి పదివేల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించడం జరిగింది.కావున రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలతో పాటు, అన్ని రకాల వాహనాలను నడిపే వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను రోడ్డుపై నడపవద్దని, ఇది చాలా ప్రమాదకరమని తెలియజేస్తూ ఇకపై ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో పట్టుపడితే ఇదే విధమైన జైలు శిక్ష తప్పదని ఆదోని రూరల్ పోలీస్ వారు హెచ్చరించడం అయినది.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత



మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):

పౌర హక్కులను పరిరక్షించే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజ్యంగ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. సోమవారం మండలంలోని శానపల్లిలంక పంచాయతీ గుంట్రుగారిపేట, కొండుకుదురు పంచాయతీ గుత్తాల వారి పేట, తదితర గ్రామాల్లో పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'గడప గడపకి భారత రాజ్యాంగం రాజ్యాంగంపై అవగాహన సదస్సు' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ ఆయా గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పాలన సాగిస్తున్న మనువాద, మతోన్మాద ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన పౌరుల హక్కులను కాలరాస్తూన్నాయని అన్నారు. వీటిని తిప్పికొట్టేలా బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలు సంఘటితమై రాజ్యాంగ పరిరక్షణకు చైతన్యవంతమైన పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ చదువుకున్న యువతీ, యువకులు ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. రాజ్యాంగం పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి హక్కులను కల్పించిందని గుర్తు చేశారు.

# అనేక అవరోధాలు-అమరావతి వందేళ్ల పాట

మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):

అనేక అవరోధాలు, అధినేతల ఆపివేతలు, ఆలస్యాల మధ్య అమరావతి నిర్మాణం సాగుతున్నది. అది కూడా ప్రపంచ బ్యాంకు అప్పులతో దాని షరతులను పాటించేందుకు సిద్ధమైన చంద్రబాబు ప్రభుత్వం రకరకాల నిర్ణయాలతో నడిపిస్తున్నది. ఇప్పటికి ఇరవై మాసాలైనా మలి విడత భూసమీకరణకు ఉబలాటమే గాని ఎలాంటి కాలక్రమణిక గానీ, పూర్తిచేయడానికి సంబంధించిన స్పష్టత గానీ లేదు. ప్రతి మంత్రివర్గ సమావేశంలోనూ కార్పొరేట్లకు భూముల కేటాయింపులు మాత్రం ఖచ్చితంగా వుంటున్నాయి. అసలిది పిపిపి నమూనాగా తేలిపోయింది. ప్రపంచ స్థాయి రాజధాని, క్వాంటమ్ కాపిటల్, ఎ.ఐ రాజధాని లాంటి అనేక ఆర్భాటాల మధ్య సామాన్య ప్రజలు, భూములిచ్చిన రైతులు, వ్యాపారాలు-వ్యవసాయం ఆగిపోయి పనులు కోల్పోయిన కార్మికులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో అమరావతి నిర్మాణం పూర్తికావడానికి వందేళ్లు పడుతుందంటూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది ఒకరు అధికారికంగా చెప్పడం ఆందోళన పెంచుతున్నది. కృష్ణా జలాలకు సంబంధించి విచారణ జరుపుతున్న ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ న్యాయవాది జైదీప్ రెడ్డి స్వయంగా ఈ మాట చెప్పారు. అమరావతితో పట్టణీకరణ పెరిగి ఎ.పి సాగుభూమి తగ్గిపోతుందన్న తెలంగాణ వాదనను తిప్పి కొట్టడానికి ఆయన ఈ మాటన్నట్టు కనిపిస్తుంది కానీ దాని సందేశం మాత్రం స్పష్టమే. నిజంగా ఒక మహానగరం పెరగాలంటే కనీసం అరవై డెబ్భై ఏళ్లు పడుతుందని అందరికీ తెలుసు. రైతుల నుంచి భూమి రాబట్టడానికి ఇంకా సమీకరణ కొసాగించడానికి సర్కారు 'ఇదిగోడఅదిగోడ' అంటూ ఊరించడం ఒక ఎత్తుగడేనని దీంతో తేలిపోవడం లేదూ? తమాషా ఏమంటే ఈ వాక్యాన్ని ప్రభుత్వ అనుకూల మీడియాలో మాత్రం రాకుండా చేశారు. ఇంగ్లీషు పత్రికలు రాశాయి. ప్రకాశ్ రాజ్‌పై ఫుడ్ పాలిటిక్స్.. శుభాశుభాలతో నిమిత్తం లేకుండా ప్రతి చోటా కులమతాలను రెచ్చగొట్టడం ఇప్పుడు దేశంలో తారక మంత్రంగా మారింది. దేశంలోనే అత్యధికంగా మైనార్టీలు వున్నా మత సామరస్యంతో వర్ధిల్లుతున్న కేరళంలో చిచ్చు పెట్టేందుకు 'కేరళ స్టోరీ' తీసినవారు ఇప్పుడు రెండో భాగం సిద్ధం చేశారు. మత మార్పిడి సమస్యను చిలవలు పలువలు చేసి విద్వేషం నింపేందుకు ఉద్దేశించిన ఈ చిత్రంపై పేరులోనే తమ రాష్ట్రాన్ని పేర్కొనడం పట్ల అభ్యంతరం చెబుతూ హైకోర్టులో కేసు దాఖలైంది. న్యాయమూర్తులు అభ్యంతరం చెబుతూ నిలిపేశారు కూడా. పోర్క్, బీఫ్, చికెన్, మటన్‌ల నుంచి విశుద్ధమైన శాకాహారం దాకా అన్ని కలిపి ఆరగించి ఆనందిస్తున్న ప్రజల మధ్య ఈ మతం గొడవలెందుకుని ప్రకాశ్ రాజ్ ఒక ట్వీట్ చేశారు. వెంటనే దిగిపోయారు 'కేరళ స్టోరీ' దర్శకుడు కామాఖ్య సింగ్. ప్రకాశ్‌రాజ్ గొప్ప నటుడు, మేధావి అనుకునే వాడిననీ, అయితే ఆయన చాలా మామూలు మనిషిని ఇప్పుడు తేలిపోయిందనీ తిట్టిపోశారు. అంతటితో ఆగితే అదో తీరు. 'ఇంతకూ ప్రకాశ్‌రాజ్ ఏం తింటారో మరి? ఈ మాటలు చూస్తే ఆయన ఏమి తినేది తెలియడం లేదా!' అంటూ నోరు పారేసుకున్నారు. మాటలను బట్టి తిండిని చెప్పే దర్శకుడికి సలాం చెప్పాల్సిందే మరి. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని

ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు గుప్పించేసింది ముందే! ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి. త్వరలో ఆ రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నది. ఈ సమయంలో ఏకంగా ఇండియా కూటమికే ఆయన నాయకత్వం వహించాలని కొందరు ప్రతిపాదించారు. దీన్ని సున్నితంగా తోసిపుచ్చుతూ స్టాలిన్ తన తండ్రి కరుణానిధి అన్న మాట గుర్తు చేశారు. 'ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం' అన్నారట. 'నా సత్తా ఏంటో నాకు తెలుసు' అని దాని అర్థం. 1997 యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ప్రధాని పదవికి తన పేరు వద్దంటూ కరుణ అన్న మాట అది. అదలా వుంచితే వచ్చే ఎన్నికల్లో తాము ఎన్‌డిఎ తోనే తలపడతామని స్టాలిన్ స్పష్టంగా చెబుతున్నారు. తద్వారా అన్నా డిఎంకె కూడా అటే వుంటుందని ఆయన అంచనా కావచ్చు. ఎన్‌డిఎ కోసం ప్రధాని మోడీ ఇకపైన ఎన్ని సార్లు వస్తే అంత మంచిదని ఆయనను చూసినప్పుడల్లా కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం ప్రజలకు గుర్తు వస్తుందని చమత్కరించారు స్టాలిన్. అన్నట్టు ఈ లోగా జయలలిత నెచ్చెలి శశికళ స్వంత పార్టీ పెడతానని ప్రకటించారు. జయకు మరో పాదదాసుడైన మూడు సార్ల మాజీ సిఎం పన్నీరు సెల్వం ఎంచక్కా డిఎంకెలో చేరిపోయారు. ఇవన్నీ స్టాలిన్‌కు ఊపునిచ్చే పరిణామాలే కదా!మాటలు చూస్తే ఆయన ఏమి తినేది తెలియడం లేదా!' అంటూ నోరు పారేసుకున్నారు. మాటలను బట్టి తిండిని చెప్పే దర్శకుడికి సలాం చెప్పాల్సిందే మరి. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు గుప్పించేసింది ముందే! ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి. త్వరలో ఆ రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నది. ఈ సమయంలో ఏకంగా ఇండియా కూటమికే ఆయన నాయకత్వం వహించాలని కొందరు ప్రతిపాదించారు. దీన్ని సున్నితంగా తోసిపుచ్చుతూ స్టాలిన్ తన తండ్రి కరుణానిధి అన్న మాట గుర్తు చేశారు. 'ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం' అన్నారట. 'నా సత్తా ఏంటో నాకు తెలుసు' అని దాని అర్థం. 1997 యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ప్రధాని పదవికి తన పేరు వద్దంటూ కరుణ అన్న మాట అది. అదలా వుంచితే వచ్చే ఎన్నికల్లో తాము ఎన్‌డిఎ తోనే తలపడతామని స్టాలిన్ స్పష్టంగా చెబుతున్నారు. తద్వారా అన్నా డిఎంకె కూడా అటే వుంటుందని ఆయన అంచనా కావచ్చు. ఎన్‌డిఎ




కోసం ప్రధాని మోడీ ఇకపైన ఎన్ని సార్లు వస్తే అంత మంచిదని ఆయనను చూసినప్పుడల్లా కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం ప్రజలకు గుర్తు వస్తుందని చమత్కరించారు స్టాలిన్. అన్నట్టు ఈ లోగా జయలలిత నెచ్చెలి శశికళ స్వంత పార్టీ పెడతానని ప్రకటించారు. జయకు మరో పాదదాసుడైన మూడు సార్ల మాజీ సిఎం పన్నీరు సెల్వం ఎంచక్కా డిఎంకెలో చేరిపోయారు. ఇవన్నీ స్టాలిన్‌కు ఊపునిచ్చే పరిణామాలే కదా!శుభాశుభాలతో నిమిత్తం లేకుండా ప్రతి చోటా కులమతాలను రెచ్చగొట్టడం ఇప్పుడు దేశంలో తారక మంత్రంగా మారింది. దేశంలోనే అత్యధికంగా మైనార్టీలు వున్నా మత సామరస్యంతో వర్ధిల్లుతున్న కేరళంలో చిచ్చు పెట్టేందుకు 'కేరళ స్టోరీ' తీసినవారు ఇప్పుడు రెండో భాగం సిద్ధం చేశారు. మత మార్పిడి సమస్యను చిలవలు పలువలు చేసి విద్వేషం నింపేందుకు ఉద్దేశించిన ఈ చిత్రంపై పేరులోనే తమ రాష్ట్రాన్ని పేర్కొనడం పట్ల అభ్యంతరం చెబుతూ హైకోర్టులో కేసు దాఖలైంది. న్యాయమూర్తులు అభ్యంతరం చెబుతూ నిలిపేశారు కూడా. పోర్క్, బీఫ్, చికెన్, మటన్‌ల నుంచి విశుద్ధమైన శాకాహారం దాకా అన్ని కలిపి ఆరగించి ఆనందిస్తున్న ప్రజల మధ్య ఈ మతం గొడవలెందుకుని ప్రకాశ్ రాజ్ ఒక ట్వీట్ చేశారు. వెంటనే దిగిపోయారు 'కేరళ స్టోరీ' దర్శకుడు కామాఖ్య సింగ్. ప్రకాశ్‌రాజ్ గొప్ప నటుడు, మేధావి అనుకునే వాడిననీ, అయితే ఆయన చాలా మామూలు మనిషిని ఇప్పుడు తేలిపోయిందనీ తిట్టిపోశారు. అంతటితో ఆగితే అదో తీరు. 'ఇంతకూ ప్రకాశ్‌రాజ్ ఏం తింటారో మరి? ఈ మాటలు చూస్తే ఆయన ఏమి తినేది తెలియడం లేదా!' అంటూ నోరు పారేసుకున్నారు. మాటలను బట్టి తిండిని చెప్పే దర్శకుడికి సలాం చెప్పాల్సిందే మరి. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు గుప్పించేసింది ముందే! ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి. త్వరలో ఆ రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నది. ఈ సమయంలో ఏకంగా ఇండియా కూటమికే ఆయన నాయకత్వం వహించాలని కొందరు ప్రతిపాదించారు. దీన్ని సున్నితంగా తోసిపుచ్చుతూ స్టాలిన్ తన తండ్రి కరుణానిధి అన్న మాట గుర్తు చేశారు. 'ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం' అన్నారట.

# కేంద్ర ప్రభుత్వం వక్రీకరణకు పరాకాష్ట

మార్చి 03 (పల్లె వెలుగు దినపత్రిక):

అసాధారణమైన రీతిలో 'వారు తుపాకీ కాల్చారు ఆ తూటాతో న్యాయ వ్యవస్థ నెత్తురోడుతోంది' అన్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గురువారం నాడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర స్థాయిలో కలకలం రేపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. 'జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం.' అని సిజెఐ అనడం బాగానేవుంది కానీ ఎంతవరకు అది జరుగుతుందో చూడాలి. కన్నంలో దొంగలా దొరికిపోయిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణనివ్వడం తప్పించుకునే ప్రయత్నమే! ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను



వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం సరైనది. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన సుప్రీం 'న్యాయ వ్యవస్థను కూలంకషంగా పరిశీలించే హక్కును వినియోగించుకోవడం లేదా చట్టబద్ధమైన విమర్శలు చేసే హక్కును మేం ఈ సుమోటో ప్రొసీడింగ్స్ సందర్భంగా అణచివేయాలనుకోవడం లేదు.' అని చెప్పడం సముచితంగా వుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com